మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 04 బుధవారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 79

Navabhoomi daily fallows..




# ఈవీఎంల బండారం!

- ఈవీఎంల బండారం బయటపెట్టనున్న మర్కడ్ వాడీ గ్రామం
- బ్యాలెట్లతో మర్కడ్ వాడీ గ్రామంలో రీ పోలింగ్
- ఈవీఎంల మాయ జరగడం వల్లే అఘాడి తగ్గిన ఓట్లు
- దాంతో మాక్ పోలింగ్‌కు సిద్ధమైన అఘాడీ అభ్యర్థి
- మాకు సంబంధం లేదని ప్రకటించిన ఈసీ



**షోలాపూర్-నవభూమిబ్యూరో**

మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగిన తాజా ఎన్నికల్లో మహాయుతి కూటమి ఏకపక్ష విజయం సాధించింది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి ఎవరి అంచనాలకు అందని విధంగా చిత్తుగా ఓడిపోయింది. దీంతో విపక్ష కూటమిలో పలువురు నేతలు ఈ ఫలితాలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందులో ఎలాంటి ఆశ్చర్యం లేదు. కానీ ఇదే మహారాష్ట్రలోని ఓ గ్రామం ఫలితాలపై నివ్వెరపోయింది. తాము ఓటు వేసిన వారికి కాకుండా ఇతరులకు ఓటెలా పడిందని ప్రశ్నిస్తోంది. దీంతో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్లతో ఓసారి ఓటింగ్ నిర్వహించాలని తీర్మానం చేసుకుంది. ఆ గ్రామం పేరు మర్కడ్ వాడీ. అక్కడ ఇవాళ బ్యాలెట్లతో రీపోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో మల్షిరాస్ తహసీల్‌లో ఉన్న మర్కడ్ వాడీ అనే చిన్న గ్రామం ప్రజలు తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను నమ్మడం లేదు. దీంతో ఇవాళ మరోసారి బ్యాలెట్లతో వారికి వారే రీపోలింగ్ నిర్వహించుకుంటున్నారు. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. దేశంలో అందరి కళ్లు ఇప్పుడు మర్కడ్ వాడీ గ్రామంపైనే పడ్డాయి. అయితే దీన్ని ఇలాగే వదిలేస్తే పరిస్థితి ఎటువైపు వెళ్తుందో తెలియక పోలీసులు అక్కడ ఎల్లుండి వరకూ కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వ అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణ అనేది ఈసీ బాధ్యత అని, ఇప్పుడు వీరు చేస్తోంది మాక్ పోలింగ్ మాత్రమే అంటున్నారు. ఎవరికైనా ఎన్నికలపై అనుమానాలు ఉంటే కోర్టుల్లో పిటిషన్ వేసుకోవాలని సూచిస్తున్నారు. "మహారాష్ట్రలో కుప్పకూలిన హెలికాప్టర్... పైలట్‌తో సహా ముగ్గురు సజీవ దహనం.." వాస్తవానికి మర్కడ్ వాడీ గ్రామస్థులకు ఈ అనుమానాలు రావడం వెనుక శరద్ పవార్ కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, విజేత కూడా అయిన ఉత్తమ్ రావ్ జంకర్ ఉన్నారు. ఆయనకు మల్షిరాస్ సీటులో 13,147 ఓట్ల మెజార్టీ వచ్చి గెలిచారు. అయితే ఉత్తమ్‌రావ్ జంకర్ కు

# వీడిన మహా సస్పెన్స్!

- చిట్ట చివరికి బీజేపీ అధిష్టానం సీఎం అభ్యర్థి ప్రకటన
- సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్,డిప్యూటీ సీఎంలుగా షిండే,అజిత్
- ఒక దశలో శరద్ పవార్‌తో మంతనాలకు దిగిన షిండే
- శరవేగంగా స్పందించిన బీజేపీ అధిష్టానం..షిండే చర్చలు
- మోదీ షా,రాష్ట్ర పరిశీలకులు నచ్చజెప్పడంతో మెట్టుదిగిన షిండే



**ముంబయి-నవభూమిబ్యూరో:** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి మధ్య చర్చలు కొలిక్కివచ్చినట్లే కన్పిస్తోంది. తదుపరి ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర పడణవీస్ రాష్ట్ర పగ్గాలు అందుకోవడం బాయమైనట్లు సమాచారం. ఇక ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే ఉప ముఖ్యమంత్రి పదవిని తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. డిసెంబరు 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరగనున్నట్లు. సదరు వర్గాలు పేర్కొన్నాయి ఈసారి కూడా ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉంటారని, శించేతో పాటు ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా ఆ రోజున ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని తెలిపాయి. బుధవారం బాజపా శాసనసభా పక్ష నేతల సమావేశం జరగనుంది. ఇందులో కొత్త సీఎంను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నాడు. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హెూం శాఖను కేటాయించాలని శిండే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి, ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ లను పరిశీలకులుగా బాజపా అధిష్టానం నియమించింది. మరోవైపు ఎన్డీయే నేత రామదాస్ అథవాలే తాజాగా ఏర్నాద్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం డిప్యూటీ సీఎం. పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చిజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిండే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.

# విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం

- హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తాం: రేవంత్ రెడ్డి
- రూ.7 వేల కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి
- ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మిస్తున్నామని వెల్లడి
- కాంగ్రెస్ వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్న సీఎం
- మూసీ పునరుజ్జీవం ముందుకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు..
- హైదరాబాద్ అభివృద్ధికి లక్షన్నర కోట్లు ఇస్తే మోదీ,కిషన్‌రెడ్డి సన్మానం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని, టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ.7 వేల కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.
ప్రజాపాలన కోసం తెలంగాణ ప్రజలు ఏడాది క్రితం తీర్పునిచ్చారని, తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. మెట్రో రైలును హైదరాబాద్ తీసుకు వచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నామన్నారు.
మాజీ సీఎం కేసీఆర్ అబద్ధాలతో పదేళ్లు గడిపేశారని ఆరోపించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ జాం తదితర సమస్యలతో నివసించడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. అందుకే హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్నారు. హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతోందని స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం ముందుకు వెళ్లకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు, హైదరాబాద్‌కు నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు.
మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు ఖర్చవుతాయని, కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఎంత మేరకు నిధులు తీసుకువస్తారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ గుజరాత్‌కు నిధులు తీసుకెళుతుంటే కిషన్ రెడ్డి చూస్తూ ఉన్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని బీఆర్ఎస్ ఆందోళన చెందుతోందని విమర్శించారు.

# సీఐడీ విభాగం మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

- అగ్నిమాపకశాఖ ఐజీగా ఉన్నప్పుడుఆ అధికారిక హెూదాను అడ్డం పెట్టుకుని రూ. కోటి దుర్వినియోగం తేల్చిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం
- సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కుమ్మక్కైనట్లు నిర్ధారణ



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ సీఐడీ విభాగం మాజీ అధిపతి, ఐపీఎస్ అధికారి ఎన్. సంజయ్పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన సమయంలో ఆ

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం

- ఏపీ విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన సర్కార్
- ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని నిర్ణయం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారు
- చాగంటి సూచనలతో నైతిక విలువలపై పాఠ్యాంశాలు



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టనుంది.ప్రభుత్వ

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దర్యాప్తు

- పవన్ ఆదేశాల ఎఫెక్ట్- కాకినాడ షిప్ సంగతి తేల్చేందుకు కమిటీ..!
- కాకినాడ పోర్టులోని స్టెల్లా ఎల్ 1 షిప్పులో దొరికిన రేషన్ బియ్యం సంగతి తేల్చేందుకు ఇవాళ ఐదు శాఖల అధికారులతో కలిపి మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు: కలెక్టర్ ప్రకటన



**షోలాపూర్-నవభూమిబ్యూరో**

ఏపీలో కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా విదేశాలకు రవాణా అవుతున్న వేల టన్నుల బియ్యాన్ని పట్టుకునేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా అధికారులకు అడ్డంకులు తప్పడం లేదు. పలు సందర్భాల్లో అధికారులే ఇందుకు సహకరిస్తున్న ఉదాహరణలు కూడా కనిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాజాగా జిల్లా కలెక్టర్ కాకినాడ పోర్టు నుంచి సముద్రంలోకి వెళ్లి పట్టుకున్న దక్షిణాఫ్రికా నౌక స్టెల్లా ఎల్ 1లో దొరికిన రేషన్ బియ్యం వ్యవహారం సంచలనం రేపింది. స్టెల్లా ఎల్ 1 నౌకలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా దొరికిన రేషన్ బియ్యం గతంలో తాము పట్టుకోగా.. దాని యజమాని కోర్టుకు

# మాజీ మంత్రి హరీశ్‌పై కేసు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల విచారణ
- తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై కేసు
- సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్
- హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై కూడా ఫిర్యాదు
- గత అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్ ఫోన్ ట్యాప్ చేయించారని ఆరోపణ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుపై కేసు నమోదు అయింది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఈ మేరకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హరీశ్ రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై కూడా ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హరీశ్ రావు, రాధ కిషన్ రావు ఆదేశాలతో తన ఫోన్ ట్యాప్ చేశారని చక్రధర్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాదు తనపై అక్రమం కేసులు పెట్టి వేధించారని చెప్పారు. తన కుటుంబ సభ్యులను బెదిరించారని వివరించాడు. అందుకే వారిపై చర్య తీసుకోవాలని కోరాడు. కేసు నమోదు చేసిన పోలీసులు హరీశ్‌రావు, రాధాకిషన్ రావుపై 120, 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వం భారీ స్థాయిలో ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల అధికారుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ప్రభాకర్ రావు అమెరికా పారిపోయారు. ' అయన అక్కడే గ్రీన్

# ఐటీ హబ్‌గా ఏపీ

- ఆర్థిక పరిస్థితిని మెరుగునకు ఉద్దేశించిన పాలసీలకు కేబినెట్ ఆమోదం
- కోవర్కింగ్ సీర్స్‌కు స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు వారికి రాయితీలు
- ఏటా చదువుకుని బయటికి వస్తున్న లక్షలాది మందికి ఉపాధికి చర్యలు
- ఐదేళ్లలో 10 వేల కోట్ల పెట్టుబడి లక్ష్యంగా 2 లక్షల మందికి ఉద్యోగాలు
- గార్మెంట్స్ పాలసీకి కేబినెట్ ఇవాళ ఆమోద ముద్ర
- ఏపీ మారిటైమ్ పాలసీ 4.0 ని కూడా కేబినెట్ ఆమోదం



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడానికి ఉద్దేశించిన కొన్ని పాలసీలకు కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఐటీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి కేబినెట్ ఆమోదం తెలిపింది. కోవర్కింగ్ సీర్స్ కు స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు వారికి రాయితీలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏపీని ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని, ఏటా చదువుకుని బయటికి వస్తున్న లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా చూడాలని నిర్ణయించినట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 10 వేల కోట్ల పెట్టుబడి లక్ష్యంగా 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా రూపొందించిన గార్మెంట్స్ పాలసీకి

# దొడ్లు కడగండి!

- మాజీ డిప్యూటీ సీఎంకు అకాల్ తఖ్త్ కఠిన శిక్ష
- తాను చేసిన పనులకు క్షమాపణ చెప్పినప్పటికీ కఠినశిక్ష
- డేరా బాబాకు మద్దతుగా నిలిచినందుకు తీవ్ర చర్య
- డేరాబాబాకు సుఖ్‌బీర్‌బాదల్ క్షమాబిక్షకు తఖ్త్ గుస్సా



**అమృత్‌సర్-నవభూమిబ్యూరో:** మాజీ డిప్యూటీ సీఎంకు శిక్ష తాను చేసిన పనులకు క్షమాపణ చెప్పినప్పటికీ కఠిన శిక్ష విధించింది. పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎంపై సిక్కుల అత్యున్నత సంస్థ అకాల్ తఖ్త్ కఠిన నిర్ణయం తీసుకుంది. డేరా బాబాకు మద్దతుగా నిలిచినందుకు ఆయనపై తీవ్ర చర్యలకు పాల్పడింది. తాను చేసిన పనులకు క్షమాపణ చెప్పినప్పటికీ కఠిన శిక్ష విధించింది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, అకాలీదళ్ మాజీ అధ్యక్షుడు, ప్రకాశ్ సింగ్ బాదల్ కొడుకు సుఖ్‌బీర్ సింగ్ బాదల్. ఆయన పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం. అకాలీదళ్ మాజీ అధ్యక్షుడు కూడా. 2015లో డేరా సచ్చా -2లో

# బీజేపీలో ఆర్.కృష్ణయ్య?

- బీజేపీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్న బీసీ జాతీయ నేత
- ఇటీవల చంద్రబాబును కలిసి చర్చినట్లు కథనాలు
- బీజేపీలో చేరాలంటూ చంద్రబాబు సలహా ఇచ్చినట్లు వినికిడి
- ఖాళీ అయిన మూడు సీట్లల్లో ఒకటి బీజేపీ ఇచ్చే అవకాశం
- బీజేపీలో చేరి ఆ సీటును కృష్ణయ్య దక్కించుకునే యత్నం



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** మోడీ చెంతకు కృష్ణయ్య.. కండిషన్స్ అప్లయ్! రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. అవకాశం-అవసరం అనే రెండు పట్టాలపై

# ముద్రగడకు కీలక బాధ్యతలు



**అమరావతి-నవభూమిబ్యూరో**

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం క్రమంగా కోలుకుంటోంది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మంగళగిరి వంటి కీలక నియోజకవర్గాలకు - 2లో

# టీడీపీలో చేరనున్న ఆళ్ల నాని

**చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న ఆళ్ల నాని**



**అమరావతి-నవభూమిబ్యూరో**

మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాని.గత ఎన్నికల్లో ఓటమితో వైసీపీకి రాజీనామా చేశారు.ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని (కాళీకృష్ణ శ్రీనివాస్) టీడీపీలో చేరనున్నారని సమాచారం. దీనికోసం ఇప్పటికే అంతా సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# బైక్‌పై నుంచి దూసుకెళ్లిన టిప్పర్.. ట్యాంక్ పేలడంతో చెలరేగిన మంటలు..


**తూప్రాన్-నవభూమి:** మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బైక్‌ను ఓ టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసుకుంటున్నది.
అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి



లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందో తెలియనప్పటికీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.




## వాయుగుండంగా ఫెంగల్.. ఈ నెల 8 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



**హైదరాబాద్-నవభూమి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ పుదుచ్చేరి వద్ద బలహీనపడి వాయుగుండంగా మారిందని వాతావరణశాఖ ప్రకటించింది. మంగళవారం అరేబియన్ సముద్రంలో ప్రవేశించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది.
దీని ప్రభావంతో ఈనెల 8వతేదీ వరకు తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపా రు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో చలితీవ్రత తగ్గింది. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. ఉద యం వేళల్లో పొగమంచు కమ్ముకుంది.

## భారత్ నుంచి తొలి దేశీయ యాంటీబయాటిక్



**హైదరాబాద్-నవభూమి:** ఔషధాలకు లొంగని వ్యాధికారకాల పని పట్టించే యాంటీబయాటిక్ 'నఫిత్రోమైసిన్'ను భారత్ తయారుచేసింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో భాగమైన బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్(బీఐఆర్ఏసీ) ఈ ఔషధాన్ని అభివృద్ధి చేసింది. భారత్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన మొట్టమొదటి యాంటీబయాటిక్ ఇది. ఔషధాలకు లొంగని కమ్యూనిటీ అక్వైర్డ్ బ్యాక్టీరియల్ నిమోనియా(సీఏబీపీ) చికిత్స కోసం పెద్దలకు ఈ ఔషధాన్ని వినియోగిస్తారు.
ఇప్పుడు నిమోనియా చికిత్సకు ఎక్కువగా అజిత్రోమైసిన్ వాడుతున్నారు. అయితే, వ్యాధికారకాలు ఔషధ నిరోధక శక్తిని పెంచుకుంటుండటంతో చాలామంది రోగుల్లో అజిత్రోమైసిన్ సరిగ్గా పని చేయడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా నిమోనియా చికిత్సకు నఫిత్రోమైసిన్ సమర్థంగా పని చేస్తున్నది. రూ.500 కోట్ల పెట్టుబడితో 14 ఏండ్ల పరిశోధన ద్వారా ఈ ఔషధాన్ని తయారుచేశారు. త్వరలో 'మిక్నాఫ్' పేరుతో ముంబైకు చెందిన ఫార్మా కంపెనీ వొల్కార్డ్ ఈ ఔషధాన్ని మార్కెట్‌లోకి తీసుకురానున్నది.

## అప్పు తిరిగి ఇవ్వమన్నందుకు స్నేహితుడిని దారుణంగా..



**హైదరాబాద్-నవభూమి:** నగరంలో దారుణం జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యాపారవేత్త దారుణ హత్యకు గురయ్యాడు. భాగ్యలత అరుణోదయ కాలనీలో నివసించే కాశీరావును మిత్రుడు శేఖర్ గొంతుకోసి హత్య చేశాడు. స్విగ్గి డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న శేఖర్‌కు కాశీరావు నాలుగు లక్షలు అప్పుగా ఇచ్చాడు. అప్పు తిరిగి ఇవ్వమని శేఖర్ ఫ్లాట్‌కు కాశీరావు వెళ్లాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో తీవ్ర కోపంతో ఊగిపోయిన శేఖర్.. కాశీరావు గొంతుకోసి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే డబ్బు విషయంలో హత్య జరిగిందా లేక మరేదైనా కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్లూ సేకరించే పనిలో పడ్డారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హత్య అనంతరం శేఖర్ పరారవ్వగా.. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్విగ్గీ డెలివరీ బాయ్‌గా ఉన్న శేఖర్‌కు కాశీరావు మధ్య కొంత కాలంగా స్నేహం ఉంది. ఈ స్నేహంలో భాగంగా శేఖర్‌కు కాశీరావు నాలుగు లక్షలు అప్పుగా ఇచ్చాడు. ఈ అప్పు విషయంలో పలుమార్లు ఇవురిరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వాలని ఈరోజు శేఖర్ ఉంటున్న ఫ్లాట్‌కు కాశీరావు వెళ్లాడు. అదే సమయంలో తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వాలంటూ కాశీరావు పట్టుబడ్డాడు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కత్తితో కాశీరావు మెడపై శేఖర్ కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన కాశీరావు అక్కడికక్కడే మృతిచెందాడు.
కాశీరావు చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత శేఖర్ పరారయ్యాడు. అయితే శేఖర్ బయటకు వెళ్తున్న క్రమంలో అతడిపై రక్తపుమరకలు ఉండటాన్ని కాశీరావు భార్య గుర్తించింది. వెంటనే కిందకు వచ్చి చూడగా అప్పటికే కాశీరావు రక్తపుమడుగులో కొట్టిమిట్టాడుతున్నాడు. ఆ వెంటనే కాశీరావు భార్య.. పోలీసులు, స్థానికులకు సమాచారం అందించింది. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్లూ సేకరించి.. డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పరారీలో ఉన్న శేఖర్ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ హత్యకు ఆర్థిక విభేధాలే కారణమా.. లేక మరేదైనా కారణమా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి.. సింగరేణి సీఎండీ కీలక ఆదేశాలు



**హైదరాబాద్-నవభూమి:** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తిపై అన్ని ఏరియాల జీఎంలతో సీఎండీ మంగళవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతి నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలని సీఎండీ సూచించారు. గనులలో ప్రతి నిమిషం బొగ్గు ఉత్పత్తికి కీలకమైనదని సీఎండీ బలరామ్ అన్నారు. ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతి గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోగలమని సీఎండీ బలరామ్ తెలిపారు. స్వీయ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రొంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్‌లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## బ్యాంకాక్‌లో ఇద్దరు తెలంగాణ వాసులు అదృశ్యం..
### తమ భర్తల ఆచూకీ తెలుసుకోవాలని భార్యల వినతి



**హైదరాబాద్-నవభూమి:** థాయిలాండ్‌లో ఇద్దరు తెలంగాణవాసులు అదృశ్యమయ్యారు. ఉద్యోగం కోసం విజిట్ వీసాపై బ్యాంకాక్‌కు వెళ్లిన ఇద్దరు అక్కడ కనిపించకుండా పోయారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ప్రవాసి ప్రజావాణిలో బాధిత కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.
వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా షెట్‌పల్లికి చెందిన శనిగరపు అరవింద్, జగిత్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన కొండ సాగర్ విదేశాల్లో ఉద్యోగం కోసం ఒక ఏజెంట్‌ను ఆశ్రయించారు. వారి నుంచి రూ.2లక్షల చొప్పున వసూలు చేసిన సదరు ఏజెంట్ వారికి థాయిలాండ్‌కు విజిట్ వీసా ఇప్పించారు. దీంతో వారు నవంబర్ 11న ముంబై నుంచి బయల్దేరి బ్యాంకాక్‌కు వెళ్లారు. అయితే ఈ నెల 21 నుంచి వారిద్దరి నుంచి ఎలాంటి సమాచారం లేదు. వారి అదృశ్యంపై బాధితుల కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. దీంతో అరవింద్ భార్య జల, సాగర్ భార్య కాశమ్మ హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన ప్రవాసి ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేశారు. థాయిలాండ్‌లో తప్పిపోయిన తమ వారి ఆచూకీని తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని వారు కోరారు. ఏజెంట్‌పై కూడా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఐటీ హబ్‌గా ఏపీ

**(1వపేజీ తరువాయి)**కేబినెట్ ఇవాళ ఆమోద ముద్ర వేసింది. పెట్టుబ డిదారుల్ని మూడు కేటగిరీలుగా విభజించి వారికి రాయితీలు కల్పిస్తామని మంత్రి పార్థసారథి తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ 4.0 ని కూడా కేబినెట్ ఇవాళ ఆమోదించింది. 975 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని లక్ష్యంగా తీసుకుని పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం దీన్ని రూపొందించామన్నారు. రాష్ట్రంలో ఓ మెగా షిప్ యార్డ్‌ను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఉద్దానం, పులివెందుల, డోన్ తాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఇళ్లను పూర్తి చేయాలని కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద, హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు కూడా కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రియల్ టైమ్ గవర్నెన్స్ 4.0 అమలుకు కూడా మంత్రివర్గం ఆమోదించింది. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చే విధానానికి కూడా అమలు చేయాలని నిర్ణయించింది. అమరావతి రాజధానిలో 11 వేల 471 కోట్లతో చేపట్టబోయే పనులకు నిన్న సీఆర్డీఏ ఆమోద ముద్ర వేసిన పనులకు కేబినెట్ ఇవాళ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి పనులు వదిలేయడం వల్ల రూ.286.74 కోట్ల నష్టం జరిగిందని కేబినెట్ తేల్చింది. గతంలో అమరావతి టెండర్లు పిలిచినప్పుడు వ్యాట్ గా ఉన్న పన్ను జీఎస్టీగా మారడంతో 452.35 కోట్లు పెరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో, ఇప్పటికీ రేట్లు పెరగడం వల్ల రూ.2500 కోట్ల మేర వ్యయం పెరిగిందన్నారు. న్యాయపరమైన, సాంకేతిక సమస్యల్ని దాటి ఈ నెలాఖరున అమరావతి టెండర్లు పిలిచే దశకు వచ్చామన్నారు. వచ్చే నెల నుంచి పనులు మొదలవుతాయన్నారు.

# దొడ్లు కడగండి!

**(1వపేజీ తరువాయి)**సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌కు అనుకూలంగా సుఖ్‌బీర్ బాదల్ వ్యవహరించినట్లు అకాల్ తఖ్త్ తేల్చింది. ఇక... 2007లోనూ గుర్మీత్ రామ్ రహీమ్ సిక్కు గురువుల మాదిరిగానే దుస్తులు ధరించి ఒక వేడుక నిర్వహించాడు. అందుకు గాను అకల్ తఖ్త్ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ క్రమంలో తన ఇన్‌ఫ్లూయెన్స్‌ను వాడి డేరా చీఫ్‌కు సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు క్షమాబిక్ష ప్రసాదించారు. వాటిపై విచారణ జరిపి అకాల్ తఖ్త్ ఈ నిర్ణయం తీసుకుంది. %ూశ్రీంశీ =ఘుం% – అసలేం జరుగుతోంది? పవన్ కల్యాణ్ కు భారీ ఎలివేషన్ ఇస్తున్న మీడియా! ఈ నిర్ణయం ప్రకారం.. ప్రతీ సోమవారం అకాల్ తఖ్త్ జాతేదర్ గియాని రఘ్బీర్ సింగ్ నేతృత్వంలోని సిక్కు మతానికి చెందిన ఐదుగురు అత్యున్నత వ్యక్తులు.. దుష్ప్రవర్తనకు మతపరమైన (క్వాంటమ్ ఆఫ్ తంఖా)ను విధించారు. ఈ క్రమంలో ఇప్పటికే శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ చేసిన రాజీనామాను ఆమోదించింది. ఆరు నెలల్లోగా కొత్త చీఫ్‌ను నియమించాలని వర్కింగ్ కమిటీకి జాతేదార్ సూచించారు. అయితే.. తాను చేసిన అన్ని పనులకు గాను సుఖ్‌బీర్ బాదల్ క్షమాపణలు చెప్పారు. అయినప్పటికీ అకాల్ తఖ్త్ మాత్రం కఠిన శిక్షను విధించింది. ప్రస్తుతం ఆయన వీల్‌చైర్‌లో ఉండగా.. 2015లో పంజాబ్ మంత్రివర్గంలో ఉన్న సభ్యులు, అకాలీదళ్ నేతలు మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు అమృతసర్ స్వర్ణ దేవాలయంలోని బాత్రూంలను శుభ్రం చేస్తారని అకాలీ తఖ్త్ వెల్లడించింది. అనంతరం స్నానం చేసి వచ్చి లంగర్ వడ్డిస్తారని తెలిపింది. అలాగే.. ఆయన తండ్రి ప్రకాశ్ సింగ్ బాదల్‌కు గౌరవంగా ఇచ్చిన ఫఖర్-ఎ-కౌమ్(సిక్కు మతానికి గర్వకారణం)ను తొలగిస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. కాగా.. 2011లో ప్రకాశ్ సింగ్‌ను ఈ ఫఖర్-ఎ-కౌమ్‌తో సత్కరించారు.

## పుష్ప-2 సినిమా విడుదలను ఆపాలంటూ పిటిషన్... కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్-నవభూమి:**పుష్ప-2 సినిమా విడుదలను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తీసిన ఈ సినిమా విడుదల కాకుండా ఆపాలని సారారపు శ్రీశైలం అనే అతను రిట్ దాఖలు చేశారు. ఈ సినిమా స్మగ్లింగ్‌ను ప్రోత్సహించేలా ఉందని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్య కొట్టివేశారు. సెన్సార్ బోర్డ్ తరఫున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపించారు. మార్పులు సూచించిన తర్వాతే సినిమా విడుదలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఊహాజనిత ఆరోపణల ఆధారంగా సినిమా విడుదలను నిలిపివేయలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. కోర్టు సమయం వృథా చేసినందుకు గాను పిటిషనర్‌కు జరిమానా విధించింది. ఈ జరిమానాను అక్రమ రవాణాకు గురైన మహిళా బాధితులకు, పిల్లల సంక్షేమం కోసం పాటుపడే సంస్థలకు అందజేయాలని ఆదేశించింది.

# బీజేపీలో ఆర్.కృష్ణయ్య?

**(1వపేజీ తరువాయి)**ప్రయాణించే రాజకీయాల్లో ఏది జరిగినా ఆశ్చర్యం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. అవకాశం-అవసరం అనే రెండు పట్టాలపై ప్రయాణించే రాజకీయాల్లో ఏది జరిగినా ఆశ్చర్యం లేదు. నిన్న మొన్నటి వరకు తిట్టిపోసిన నాయకులే.. అవకాశం ఇస్తామంటే ముగ్ధులవుతారు. మురిపెం చూపిస్తారు. నిన్న మొన్నటి వరకు భుజాలకెత్తుకున్న నాయకులు కూడా.. అవసరం తీరగానే భారమవుతారు. ఇది రాజకీయం! ఇప్పుడు ఈ మాట ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. నిన్నటి వరకు మోడీపై నిప్పులు చెరిగిన బీసీ సంఘం నాయకుడు.. ఆర్. కృష్ణయ్య తాజాగా బీజేపీలో చేరేందుకు రెడీ అవుతుండడమే. బీసీ ఉద్యమాలతో ప్రస్థానం ప్రారంభించిన ఆర్. కృష్ణయ్యకు 30 ఏళ్ల చరిత్ర ఉంది. బీసీలను ఏకం చేయడంతోపాటు.. ప్రభుత్వాలపై ఆయన ఉద్యమించారు. ఈ క్రమంలోనే రెండు తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ స్థాయి వరకు కూడా.. ఆయన ఉద్యమాలు కొనసాగాయి. ఆ తర్వాత రాష్ట్ర విభజనతో ఆయన రాజకీయాల బాటపట్టారు. 2014లో టీడీపీ తరఫున తెలంగాణలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా కూడా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. ఆ తర్వాత.. ఆయన తటస్థ పాత్ర పోషించారు. చంద్రబాబు ఎవరో కూడా తెలియనట్టుగా వ్యవహరించారు. తెలంగాణ బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతోపాటు కేసీఆర్‌తో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధాలను తెరచాటున మెరుగు పరుచుకున్నారనే వాదన కూడా వినిపించింది. ఇక, 2019లో అదే కేసీఆర్ సూచనల మేరకు టీడీపీని దెబ్బ కొట్టేందుకు ఏపీలో జగన్‌తో చేతులు కలిపారన్న చర్చ కూడా ఉంది. బీసీ ఓటు బ్యాంకును వైసీపీకి చేరువ చేయడంలో ఆయన 2019 ఎన్నికల్లో ఆర్ .కృష్ణయ్య తెరచాటున మంత్రాంగం నడిపారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఆ తర్వాత.. జగన్ ఆయనకు రాజ్యసభ సీటును కట్టబెట్టారు. ఇక, జగన్ అదికారం పోవడంతో ఆ వెంటనే రాజ్యసభకు రాజీనామా చేశారు కృష్ణయ్య. , ఇప్పుడు జాతీయ మీడియా వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్ కృష్ణయ్య చూపు బీజేపీపై ఉందని తెలుస్తోంది. బీజేపీకి కూడా కృష్ణయ్య వంటి బలమైన బీసీ నేతను చేర్చుకుంటే.. తెలంగాణలో అధికారం దక్కించుకోవడం ఈజీ అవుతుందన్న అభిప్రాయం కూడా ఉంది. ఈ నేపథ్యంలో అటు ఆయన, ఇటు బీజేపీ కూడా కలిసిప్రయాణించేందుకు రంగం రెడీ అవుతోందని తెలుస్తోంది. అయితే.. తాను వదులుకున్న రాజ్యసభ స్థానాన్ని తిరిగి తనకు అప్పగించాలన్నది కృష్ణయ్య షరతుగా ప్రచారం జరుగుతోంది.

### భారత్ ఒక ప్రయోగశాల-బిల్‌గేట్స్

**న్యూయార్కు-నవభూమి:**"భారతదేశంలో చాలా విషయాలు కష్టసాధ్యం అని చెప్పాలి. ఆరోగ్యం, పోషకాహారం, విద్య వంటి రంగాల్లో దేశం మెరుగవుతూ ఉంది. ఇక్కడి ప్రభుత్వం సొంతంగా ఆదాయం పొందుతోంది. ఆ లెక్కన భారత ప్రజలు మరో 20 ఏళ్లకు మెరుగవుతారు. అనేక క్లిష్టమైన అంశాలతో కూడిన భారత్ ను ఓ ప్రయోగశాల అని చెప్పొచ్చు అన్నారు బిల్‌గేట్స్. ఇది వైరల్ అయ్యింది.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం

**(1వపేజీ తరువాయి)**పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది.. పండుగ వాతావరణంలో మెగా పీటీఎం నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారు చాగంటి కోటీశ్వరరావు సూచనల మేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు చెప్పనుంది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారు దాదాపుగా అందరూ పేద విద్యార్థులే వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. అయితే వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మంత్రి నారా లోకేష్ మధ్యాన్నా భోజన పథకంపై కీలక ప్రకటన చేశారు. పాఠశాలలకు అందిస్తున్న విధంగానే ఇంటర్ చదివే విద్యార్థులకు కూడా ప్రభుత్వమే మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు.

## సీఐడీ విభాగం మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

**(1వపేజీ తరువాయి)**అధికారిక హోదాను అడ్డం పెట్టుకుని కోటి రూపాయల దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం తేల్చింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కుమ్మక్కైనట్లు నిర్ధారించింది. పనుల్లో పురోగతి లేకుండానే భారీ చెల్లింపులు చేసినట్లు గుర్తించింది. ఆయన బిడ్ రిగ్గింగ్, టెండర్లు కట్టబెట్టడంలో పక్షపాతానికి, విశ్వాతఘాతుకానికి పాల్పడినట్లు తేల్చింది. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ నివేదిక సమర్పించింది. సంజయ్‌పై కేంద్ర సివిల్ సర్వీసుల నియమావళి ప్రకారం, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. సౌత్రిక టెక్నాలజీస్పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఆ సంస్థను. బ్లాక్లిస్ట్ పెట్టి.. దుర్వినియోగమైన సొమ్మును రికవరీ చేయాలని నివేదించింది. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ నివేదిక ఆధారంగా సంజయు సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## టీడీపీలో చేరనున్న ఆళ్ల నాని

**(1వపేజీ తరువాయి)**సచివాలయంలో జరిగే కేబినెట్ మీటింగ్ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ తీర్థం పుచ్చుకుంటారని సమాచారం. ఇక గత ఎన్నికల్లో ఆళ్ల నాని ఏలూరు నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వైసీపీ జిల్లా అధ్యక్ష పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ సమయంలో ఆళ్ల నాని ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆయన జనసేనలో చేరుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, చివరికి టీడీపీ వైపు మొగ్గుచూపినట్లు సమాచారం. నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. కాగా, నాని టీడీపీలో చేరేందుకు విజయనగరం జిల్లాకు చెందిన ఓ కీలక నేత టీడీపీ పెద్దలతో మంతనాలు జరిపి ఒప్పించినట్లు తెలుస్తోంది.

## ముద్రగడకు కీలక బాధ్యతలు

**(1వపేజీ తరువాయి)**కొత్త ఇన్‌ఛార్జీలను నియమించింది. %ూాణ% కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి.. వన్ నేషన్-వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చిన నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు జరగొచ్చంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీలు, లోక్‌సభ నియోజకవర్గాలకు ఎన్నికలు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. " పింఛన్‌దారులను షాక్ ఇస్తోన్న ఏపీ ప్రభుత్వం" ఈ పరిస్థితుల్లో ఇప్పటినుంచే పార్టీని బలోపేతం చేయడంపై వైఎస్ జగన్ దృష్టి సారించారు. ఈ క్రమంలో రీజినల్ కోఆర్డినేటర్లను అపాయింట్ చేశారు. పార్టీ సీనియర్ నేతలకు ఆ బాధ్యతలను అప్పగించారు. భారీగా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు ఈ హోదాలో పని చేసిన వాళ్లలో కొందరిని కొనసాగించినప్పటికీ- వాళు పర్యవేక్షించిన ప్రాంతాలు మారాయి. %ూాణ% కీలకమైన ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా ఎంపీ విజయసాయి రెడ్డి నియమితడైన విషయం తెలిసిందే. వైవీ సుబ్బారెడ్డికి ఉమ్మడి చిత్తూరు, గుంటూరు జిల్లాల సమన్వయ బాధ్యతలు దక్కాయి. ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా మాజీ మంత్రి, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అపాయింట్ అయ్యారు. మాజీ మంత్రి, పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఉమ్మడి కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బాధ్యతలు లభించాయి. ఈ రెండు ఉమ్మడి జిల్లాలు కూడా వైఎస్ఆర్సీపీ కంచుకోటగా ఉంటూ వచ్చాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నది. " పవన్ కల్యాణ్‌తో వార్‌కు ముగింపు పలికిన అల్లు అర్జున్" వైసీపీలో ఈ మార్పులు చేర్పులు కొనసాగుతోన్నాయి. తాజాగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా ముద్రగడ పద్మనాభం కుమారుడు ముద్రగడ గిరి నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మొన్నటి ఎన్నికల్లో ప్రత్తిపాడులో ఓటమి చవి చూసింది వైఎస్ఆర్సీపీ. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వరుపుల సుబ్బారావు తన సమీప ప్రత్యర్థి, టీడీపీకి చెందిన వరుపుల సత్యప్రభ చేతిలో 38 వేలకు పైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. టీడీపీకి కంచుకోట ఈ నియోజకవర్గం. ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఇక్కడ ఆరుసార్లు పసుపు జెండా ఎగిరింది. వైసీపీ రెండుసార్లు ఇక్కడ గెలవగలిగింది.

## ఈవీఎంల బండారం!

**(1వపేజీ తరువాయి)**తనకు బాగా మద్దతు ఉన్న మార్కడ్‌వాడి గ్రామంలో ఆధిక్యం లభించలేదు. దీంతో బ్యాలెట్ పేపర్‌తో ఓటింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. జంకర్ ప్రత్యర్థి అయిన బీజేపీ అభ్యర్థి రామ్ సత్పుటేకు ఇక్కడ వెయ్యి ఓట్లు వస్తే తనకు మాత్రం 843 ఓట్లే వచ్చాయి. ఈ పరిణామమే గ్రామస్థుల్ని రీపోలింగ్ చేసుకునేలా చేస్తోంది.


## మాజీ మంత్రి హరీశ్‌పై కేసు

**(1వపేజీ తరువాయి)**కార్డు కూడా పొందాడు. దీంతో ఈ కేసు విచారణ క్లిష్టంగా మారింది. ప్రభాకర్ రావు , శ్రవణ్ రావుకు విదేశాంగ శాఖ నోటీసులు జారీ చేసింది. పాస్ పోర్టులను ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలన్నారు. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు ఇండియన్ ఎంబసీల ముందు హాజరుకావాలని స్పష్టం చేశారు. వారు ఇచ్చే వివరణ బట్టి పాస్‌పోర్టలను రద్దు చేయాలా? వద్దా? అనే దానిపై పాస్‌పోర్ట్ అథా రిటీ నిర్ణయం ప్రకటిస్తుంది. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎప్పటికి ముగుస్తుందో క్లారిటీ లేదు. ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

3 | హైదరాబాద్ బుధవారం 04 । డిసెంబర్ । 2024

## ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం..



**ఢిల్లీ-న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు.
అగ్నిప్రమాదం జరిగిందన్న సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## బీజేపీ నిర్ణయంతో షిండే కలత చెందారు..



**ముంబై - నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఫలితాలు వెలువడి పది రోజులైనా ఇప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. కూటమిలోని బీజేపీకి అత్యధిక స్థానాలు రావడంతో సీఎం పదవి తనవద్దే ఉంచుకోవాలని చూస్తోంది. అయితే, ఏక్‌నాథ్ షిండే అందుకు అంగీకరించడం లేదు. బీజేపీ నిర్ణయంతో ఆయన తీవ్ర కలత చెందారని వార్తలు వస్తున్నాయి.
ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా చీఫ్, కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే (%ఋఎిఋం ాేవ్ఘుఋుశ్రీవ%) కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నిర్ణయంతో షిండే కలత చెందారన్నది వాస్తవమేనని అన్నారు. అయినా, బీజేపీ తన నిర్ణయాన్ని మార్చుకోదని స్పష్టం చేశారు. ఇప్పటికే రెండున్నరేళ్లపాటు ఆయన సీఎంగా కొనసాగారని గుర్తు చేశారు. ప్రభుత్వం కూలిపోయిన సమయంలో.. బీజేపీకి ఎక్కువ ఎమ్మెల్యేల బలం ఉన్నప్పటికీ సీఎం పీఠాన్ని షిండేకు అప్పగించిందని గుర్తు చేశారు. అప్పుడు అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి దేవేంద్ర ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా కొనసాగారని చెప్పుకొచ్చారు.కానీ, ఇప్పుడు సీఎం పదవిని వదులుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదన్నారు. ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించడంతోపాటు పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఇది సరైన సమయమని హైకమాండ్ భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకే సీఎం విషయంలో బీజేపీ తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితులు లేవన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో షిండే ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం మంచిదని సూచించారు. లేదంటే మహాయుతి కూటమి చైర్మన్‌గా.. అది కూడా నచ్చకపోతే కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడమే తన ముందున్న దారులని అథవాలే వ్యాఖ్యానించారు.కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.మరోవైపు ఈనెల 5న సీఎం, డిప్యూటీ సీఎంల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. . అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.

## హాజరుకాని డిఫెన్స్ లాయర్.. కృష్ణదాస్ బెయిల్ విచారణ వాయిదా



**ఢాకా-నవభూమి:** బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన చిన్మయి కృష్ణదాస్ బ్రహ్మచారి( బెయిల్ పిటీషన్ వాయిదా పడింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు డిఫెన్స్ లాయర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో చిట్టగాంగ్ కోర్టు ఆయన బెయిల్ పిటీషన్‌పై విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో తేదీకి వాయిదా వేసింది. కోర్టు రూమ్‌కు ఉదయం 11 గంటలకు డిఫెన్స్ లాయర్ హాజరు కాలేదని, దీంతో బెయిల్‌ను వాయిదా వేస్తున్నట్లు చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సైఫుల్ ఇస్లామ్ ఆదేశాలు ఇచ్చారు.కృష్ణదాస్ తరపున వాదించేందుకు సిద్దమైన లాయర్‌ను ఇస్లామిస్టులు చితకబాదినట్లు ఇస్కాన్ ఓ ప్రకనటలో తెలిపింది. ఆ లాయర్ ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నట్లు పేర్కొన్నది. బెయిల్ విచారణకు హాజరు అవుతారన్న నేపథ్యంలో సుమారు 70 మంది హిందూ లాయర్లపై కేసులు పెట్టినట్లు బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతని జాగ్రన్ జోట్ తెలిపింది. కృష్ణదాస్‌ను డిఫెండ్ చేస్తున్న లాయర్లపై దాడి జరుగుతున్నట్లు ఆ సంస్థ ఆరోపించింది.డిఫెన్స్ లాయర్ ఎవరూ హాజరుకాలేదని చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ పోలీసు అదనపు డిప్యూటీ కమీషనర్ మోఫిజుర్ రెహ్మాన్ మీడియాకు వెల్లడించారు. బెయిల్ విచారణ సందర్భంగా కోర్టు ఆవరణలో సెక్యూర్టీని పెంచారు. కోర్టు సమీప ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు పెట్రోలింగ్ నిర్వహించాయి.

## అయోధ్య రామాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పెండింగ్ వర్క్స్.. ఫొటోలు రిలీజ్ చేసిన ట్రస్ట్



**ముంబై - నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది.కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ న్రుపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు.

## నిన్న తృణమూల్, ఇవాళ సమాజ్‌వాదీ పార్టీ.. కాంగ్రెస్ నిరసనకు దూరం




**న్యూఢిల్లీ-నవభూమి:**కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమిలో చీలకలు వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ అంశంలో జేపీసీ వేయాలని కోరుతూ ఇవాళ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఆవరణలో ధర్నా చేపట్టింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే ఆ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ మిత్రపక్షాలు మిస్సయ్యాయి. సోమవారం జరిగిన ఇండియా కూటమి మీటింగ్‌కు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ దూరం అయ్యింది. అయితే ఇవాళ కాంగ్రెస్ చేపట్టిన నిరసనకు సమాజ్‌వాదీ పార్టీ( గైర్హాజరైంది.కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష ఎజెండాతో ముందుకు వెళున్నట్లు తమ నిరసనలతో స్పష్టం అవుతున్నది. మిత్రపక్షాల డిమాండ్ గురించి కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. పార్లమెంట్‌లో ఇండియా కూటమి నేతలు ఆరు అంశాలపై ప్రశ్నలు వేయాలనుకున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిధుల కోత, మణిపూర్ సంక్షోభం లాంటి అంశాలపై కూడా చర్చ జరగాలని ఇండియా కూటమి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం అదానీ అంశాన్నే ప్రస్తావిస్తున్నది. దీంతో ఖర్గే నిర్వహించిన మీటింగ్‌కు టీఎంసీ, ఎస్పీ దూరంగా ఉన్నాయి.లోక్‌సభలో బీజేపీ, కాంగ్రెస్ తర్వాత అతిపెద్ద మూడవ పార్టీ అయిన ఎస్పీ .. ఇవాళ జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొనలేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్.. 8 మంది అరెస్టు

**బెంగుళూరు- నవభూమి:** కర్నాటక ఎగ్జామినేషన్స్ అథారిటీకి చెందిన 8 మంది సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్‌కు పాల్పడినట్లు తేలింది. పోలీసుల కథనం ప్రకారం.. కేఈఏకు చెందిన అధికారులు నవంబర్ 13వ తేదీన మల్లేశ్వరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. అడ్మిషన్ల సమయంలో కొందరు సీట్లు బ్లాక్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరానికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల సీట్లను బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రతి చోట తొవ్వాలనుకునేవాళ్లు.. సోదరభావాన్ని కోల్పోతారు: అఖిలేశ్ యాదవ్ వార్నింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:**పక్కా ప్లాన్ ప్రకారం సంభల్‌లో హింసకు పాల్పడినట్లు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేశారన్నారు. ఎక్కడపడితే అక్కడ తొవ్వాలనుకునేవాళ్లు.. ఒక రోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. ప్రతి చోట తొవ్వాలనుకునేవాళ్లు.. సోదరభావాన్ని కోల్పోతారు:
**అఖిలేశ్ యాదవ్ వార్నింగ్**
న్యూఢిల్లీ: పక్కా ప్లాన్ ప్రకారం సంభల్‌లో హింసకు పాల్పడినట్లు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో జీరో అవర్‌లో సంభల్‌లో జరిగిన హింసపై మాట్లాడారు. మొఘల్ కాలం నాటి మసీదులో కోర్టు ఆదేశాల ప్రకారం సర్వే చేపట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ వ్యతిరేకించింది. మసీదు సర్వే ద్వారా.. గంగా-జమునా తెహజీబ్‌ను దెబ్బతీస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ తొవ్వాలనుకునేవాళ్లు.. ఒక రోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. యూపీ, కేంద్రంలోని బీజేపీ సర్కార్లను ఉద్దేశిస్తూ ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు.
సంభల్ హింసలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అఖిలేశ్ ఆరోపణ చేయడంతో సభలో రగడ మొదలైంది. అఖిలేశ్‌కు అండగా పలు విపక్ష ఎంపీలు నిలిచారు. అయితే మళ్లీ సభ ఆర్డర్‌లోకి వచ్చిన తర్వాత.. అఖిలేశ్ యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విశ్వసించదని అన్నారు. యూపీలో నవంబర్ 13వ తేదీన జరగాల్సిన ఉప ఎన్నికలను వాయిదా వేశారని ఆరోపించారు. నవంబర్ 19వ తేదీన మసీదులో సర్వే చేయించి, 20వ తేదీన ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. నవంబర్ 24వ తేదీన మరో సర్వే చేపట్టారని, ఆ ప్రదేశానికి చేరుకున్న ప్రజలపై సర్కిల్ ఆఫీసర్ లాఠీచార్జ్ చేశాడని, ఆ తర్వాత పోలీసులు ఫైరింగ్ జరిపినట్లు అఖిలేశ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారని, దాంట్లో అయిదుగురు మృతిచెందారని, పోలీసులపై మర్డర్ కేసు నమోదు చేయాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు.

## గోల్డెన్ టెంపుల్ వద్ద సేవాదార్ డ్యూటీ చేసిన సుఖ్‌బీర్ బాదల్



**న్యూఢిల్లీ-నవభూమి:** శిరోమణి అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్. మంగళవారం అమృతసర్‌లోని గోల్డెన్ టెంపుల్ గేటు వద్ద సేవాదార్ డ్యూటీ నిర్వహించారు. మతపరమైన శిక్షకు సంబంధించిన ఫలకను మెడలో వేసుకున్న ఆయన.. మరికొంత మంది నేతలతో కలిసి డ్యూటీ చేశారు. శ్రీ అకాల్ తక్త్ సాహిబ్ కింద ఆయనకు ఆ శిక్షను ఖరారు చేశారు. సాద్ నేత సుఖ్‌దేవ్ సింగ్ దిండ్సా కూడా మెడలో ఫలకను, చేతిలో బల్లాన్ని పట్టుకుని.. గేటు వద్ద సెంట్రీ విధులు నిర్వహించారు. సేవ చేయాలన్న ఆదేశం ఇచ్చారని, ఇది దేవుడు ఇచ్చిన ఆదేశంగా భావిస్తానని, అకాల్ తక్త్‌లో భాగంగా ఇది జరిగిందని, గేటు వద్ద కూర్చుంటానని, లంగర్‌లో కూడా సేవ చేయనున్నట్లు సుఖ్‌బీర్ బాదల్ తెలిపారు.సుఖ్‌బీర్ మతపరమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు సిక్కు పెద్దలు ఇటీవల తీర్మానించారు. టంకయ్యగా ఆయనకు ముద్ర వేశారు. దీంతో శిక్షలో భాగంగా ఇవాళ సుఖ్‌బీర్ సేవలో పాల్గొన్నారు. శిరోమణి అకాలీదళ్ నేత బిక్రమ్ సింగ్ మాజితియా .. గోల్డెన్ టెంపుల్‌లోని లంగర్‌లో పాత్రలను శుభ్రం చేశారు. గిన్నెలు శుభ్రం చేయడంతో పాటు షూ కూడా శుభ్రం చేయాలని మాజితియాకు శిక్ష వేశారు.

## అదానీ అంశం.. లోక్‌సభలో విపక్ష ఇండియా కూటమి ఎంపీల ఆందోళన



**న్యూఢిల్లీ-నవభూమి:**పార్లమెంటు శీతాకాల సమావేశాలు మంగళవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇవాళ కూడా విపక్షాలు ఆందోళనకు దిగారు. గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చకు ఇండియా కూటమి ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేపట్టారు.ఉదయం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణకు చేరుకున్న ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు.. నిరసన తెలిపారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సహా పలువురు ఎంపీలు పార్లమెంట్ ముందు ఆందోళన చేశారు. ఫ్లకార్డులను చేతపట్టుకుని నినాదాలు చేశారు. ఇక సమావేశాలు ప్రారంభమయ్యాక సభలోనూ వారు ఆందోళన కొనసాగించారు.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపులు..



**న్యూఢిల్లీ-నవభూమి:**తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరించి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్దకు బాంబ్ డిస్పోజల్ టీమ్‌లను, డాగ్ స్క్వాడ్స్‌ను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజ్ మహల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు ఇ-మెయిల్ వచ్చిందని ఆగ్రా డీసీపీ సూరజ్ రాయ్ తెలిపారు. ప్రస్తుతం పర్యాటకులను బయటకు పంపి.. పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అయితే, ఇ-మెయిల్ ఎవరు పంపారు? ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకు తాజ్ మహల్ వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులను గుర్తించలేదని పోలీసులు అధికారులు పేర్కొన్నారు.
ఉత్తరప్రదేశ్ ఆగ్రాలో ఉన్న తాజ్ మహల్ పర్యాటక విభాగానికి మంగళవారం ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. తాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. బాంబు బెదిరింపు వట్టిదేనన్నారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, పోలీసుల బృందాలను రంగంలోకి దింపి తనిఖీలు నిర్వహించామని.. అనుమానాస్పద వస్తువులు దొరకలేదని అరీబ్ అహ్మద్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో బెదిరింపులు పెరిగిన విషయం తెలిసిందే. విమానాలు, విమానాశ్రయాలు, పాఠశాలలకు ఇటీవల వరుసగా బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 13 వరకు దేశీయ విమానాయాన సంస్థలకు దాదాపు 1,143 బాంబు బెదిరింపులు వచ్చాయని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురలీధర్ మోహెూల్ రాజ్యసభకు తెలిపారు. బెదిరింపులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## మీరు రాకుంటే ఎంత? వస్తే ఎంత?



**న్యూఢిల్లీ-నవభూమి:**"సరే.. మా దేశంలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి భారత్ రాకపోయినా ఫర్లేదు. ఆ దేశపు జట్టు ఆడే మ్యాచ్ లు ఇతర దేశంలో నిర్వహించుకోవచ్చు. కానీ, భవిష్యత్ లో భారత్ లో జరిగే టోర్నీల్లో మా జట్టు పాల్గొనదు. మీరు కూడా మమ్మల్ని ఒత్తిడి చేయొద్దు" ఇదీ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పెట్టిన షరతు. ఇదెక్కడి విడ్డూరం.. పాకిస్థాన్ లో భారత్ ఎందుకు పర్యటించడం లేదు..? ఆ దేశం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని.. ఆ దేశంలో శాంతిభద్రతలు సరిగా లేవని..కానీ, భారత్ లో అలాంటి పరిస్థితి లేదు. అనేక మెగా టోర్నీలు సక్సెస్ ఫుల్ గా జరిగాయి. అయితే, భారత్ తమ దేశానికి రావడం లేదని.. పాకిస్థాన్ కూడా భారత్ లో పర్యటించకూడదనుకోవడమే విడ్డూరం. హైబ్రిడ్ కు ఓకే.. కానీ.. వచ్చే ఫిబ్రవరిలో పాకిస్థాన్ లో చాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. భారత్ రాననడంతో నిర్వహణ సందిగ్ధంలో పడింది. దీంతో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించడానికి అంగీకరిస్తూనే పాక్ మెలిక పెట్టింది. దీనిపై ఆ దేశ క్రికెట్ బోర్డుకు భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ దీటైన కౌంటర్ ఇచ్చాడు. ఇష్టం ఉంటేనే భారత్ కు రండి.. లేదంటే మానుకోండి.. మాకేం బాధ లేదు అంటూ తేల్చిచెప్పాడు. అంతేకాదు పాక్ జట్టు రాకపోతే పెద్దగా ఎవరూ పట్టించుకోరని.. క్రికెటర్లను అడిగినా ఇదే చెప్తారన్నాడు. పాక్ లో పరిస్థితి భిన్నంగా ఉంటే భారత్ కూడా అందుకుతగ్గ నిర్ణయం తీసుకునేదన్నాడు. మొండి వైఖరి వీడి టోర్నీ జరిగేలా చూడాలని.. ఎలాగూ మీరు దానిని ఆపలేరని వివరించాడు. శ్రీలంకతో పాటు మలేసియా వంటి దేశాలు చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తున్నాయన్నాడు. మన క్రికెటర్ల ఫోబియాలు మీ దేశంలో ఆతిథ్యం అపూర్వం కాగా, పాకిస్థాన్ లో 2004, 2006లో పర్యటించాడు హర్భజన్. ఆ సమయంలో అద్భుత ఆతిథ్యం దక్కిందన్నాడు. బయట భోజనం చేసిన ప్రతిసారీ వారు డబ్బులు తీసుకోలేదన్నాడు. కొందరు శాలువాలు బహుమతిగా ఇచ్చారని తెలిపాడు. కోహ్లితో పాటు స్టార్ ఆటగాళ్లను పాక్ అభిమానులు ప్రత్యక్షంగా చూడలేకపోతున్నారని, తనకు చాలా బాధగా ఉందన్నాడు. ఇది పాక్ అభిమానుల తప్పు కాదని పాకిస్థాన్ లోని పరిస్థితుల ప్రభావం అని వివరించాడు.

## క్యాంపస్ ప్లేస్‌మెంట్స్.. రూ.4.3 కోట్ల ప్యాకేజీ కొట్టేసిన ఐఐటీ మద్రాస్ స్టూడెంట్

**చెన్నై-నవభూమి:**దేశంలోని ఐఐటీల్లో 2024-25 అకడమిక్ ఇయర్‌కుగాను ప్లేస్‌మెంట్స్ ప్రారంభమ య్యాయి. ఇందులో ఐఐటియన్లు కోట్లు కొల్లగొడుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ ఉన్న విద్యార్థులను రిక్రూట్ చేసుకునేందుకు టాప్ కంపెనీలు కండ్లు చెదిరే ప్యాకేజీలను ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఐఐటీ మద్రాస్ (%××ు మీుఎతీుం%)కు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థి ఏకంగా రూ.4 కోట్ల వేతనం అందుకున్నారు. బేస్, ఫిక్స్‌డ్ బోనస్, రీలొకేషన్ వంటి వాటితో సహా మొత్తం రూ.4.3 కోట్లకుపైగా ప్యాకేజీని జేన్ స్ట్రీట్ క్యాపిల్ అనే ట్రేడింగ్ సంస్థ అతనికి ఆఫర్ చేసింది. అయితే అతడు హాంకాంగ్‌లో క్వాటిటేటివ్ ట్రేడర్‌గా పనిచేయాల్సి ఉంటుంది.
ఐఐటీ ఢిల్లీ, బాంబే, మద్రాస్, కాన్పూర్, రూర్కీ, ఖరగ్‌పూర్, గౌహతి, బీహెచ్‌యూలలో తుది నియామకాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు వచ్చిన రిక్రూటర్లలో బ్లాక్‌రాక్, గ్లీన్ అండ్ డావిన్సీ, క్వాడు, క్వాంట్‌బాక్స్, క్వాల్కమ్, మైక్రోసాఫ్ట్, గోల్డ్‌మన్ సాక్స్, బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్, అల్ఫోన్సో, న్యూటానిక్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. అయితే గత సీజన్‌తో పోలిస్తే ఈసారి భారీ ప్యాకేజీలను కంపెనీలు ప్రకటించాయి.
ఎక్కువ ప్యాకేజీలు ఆఫర్ చేసిన కంపెనీలు..
రూ.2 కోట్ల కంటే ఎక్కువ- బ్లాక్‌రాక్, గ్లీన్ అండ్ డావిన్సీ
రూ.1.4 కోట్ల కంటే ఎక్కువ- ఏపీటీ పోర్ట్‌ఫోలియో అండ్ రూబ్రిక్
రూ.1.3 కోట్ల కంటే ఎక్కువ- డేటాబ్రిక్స్, ఎబుల్లియెంట్ సెక్యూరిటీస్, ఐఎంసీ ట్రేడింగ్
రూ.1 కోటి- క్వాడే
రూ.90 లక్షలు- క్వాంట్‌బాక్స్ అండ్ గ్రావిటన్
రూ.66 లక్షల నుంచి 70 లక్షల మధ్య- డీఈ షా
రూ.75 లక్షలు- పేస్ స్టాక్ బ్రోకింగ్

## సీబీఐ మాజీ డైరెక్టర్ కన్నుమూత..



ఢిల్లీ–నవభూమి: సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మాజీ డైరెక్టర్ విజయ్ శంకర్ క్యాన్సర్‌తో పోరాడుతూ మంగళవారం ఉదయం మృతిచెందారు. విజయ్ శంకర్ కొన్నేళ్లుగా పలు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు సహా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ప్రస్తుతం క్యాన్సర్ స్టేజ్–4కి చేరుకోగా.. ఇతర సమస్యలు సైతం తీవ్రతరం అయ్యాయి. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ని ఇటీవల చికిత్స నిమిత్తం గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ ఆస్పత్రిలో చేర్పించారు. కొన్ని రోజులుగా అక్కడే చికిత్సపొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో సీబీఐ మాజీ డైరెక్టర్ ఇవాళ ఉదయం మృతిచెందారు.
ఈ విషయాన్ని విజయ్ శంకర్ కుటుంబసభ్యులు స్వయంగా వెల్లడించారు. ఆయన చివరి కోరిక మేరకు భౌతికకాయాన్ని ఎయిమ్స్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. విజయ్ శంకర్ 1969 బ్యాచ్‌కి చెందిన రిటైర్డ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (%ఖ్రూ%) అధికారి. డిసెంబర్ 2005 నుంచి జులై 2008 వరకూ సీబీఐకి ఆయన నాయకత్వం వహించారు. కాగా, విజయ్ శంకర్ హయాంలో మక్కా మసీదు, మాలేగావ్ పేలుళ్లు, ఆరుషి– హేమరాజ్ జంట హత్యలతో సహా పలు సున్నితమైన కేసులను సీబీఐ దర్యాప్తు చేసింది.

## ఆ ధనరాశులు ఎక్కడివి?

‘సోలార్’ కరెంటుని సప్లై చేసే కాంట్రాక్టుల కోసం, అదానీ అనే ఒక పెద్ద పెట్టుబడిదారుడు, దేశంలోని కొన్ని రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు దాదాపు రెండు వేల కోట్ల రూపాయల లంచాలిచ్చాడని, వారం కిందట పత్రికలూ, టీవీలూ సరికొత్త వార్తలిచ్చాయి! ‘అదానీ లంచాల కహానీ’ అనీ, ‘లంచాల అవదానీ’ అనీ, సరదా శీర్షికలు పెట్టి మరీ! లంచాల వార్తల వెనక ఒక పెద్ద కథ వుంది! అదేమిటంటే, సూర్యుడి వల్ల వచ్చే ఎండ వేడినించీ కరెంటుని(సోలార్ ఎనర్జీని) తయారు చేయించడం కోసం, అదానీ కంపెనీ, ప్రపంచ వ్యాప్తంగా, 6 వేల, 3 వందల కోట్ల పెట్టుబడులు సేకరించిందట! వాటిల్లో 15 వందల కోట్లని అమెరికాలోని బ్యాంకుల నించీ, అక్కడి ఇతర ఆర్థిక సంస్థల నించీ కూడా! అలా అమెరికా నించీ నిధులు సేకరించిన స్వదేశీ, విదేశీ కంపెనీలు ఏవైనా, తమ వ్యాపార ప్రయోజనాల కోసం, ఏ దేశంలో అయినా, ప్రభుత్వనేతలకు గానీ, అధికారులకు గానీ, లంచాలుగా ఇచ్చినా, ఇస్తానని ఆశజూపినా, అది అమెరికాలో ఒక చట్టం ప్రకారం పెద్ద నేరం అట! అందుకే, అదానీ కంపెనీ మీద అమెరికా కేసులు పెట్టింది. అదానీ నేరం కొన్ని సంవత్సరాల క్రితమే జరిగినా, అదానీ మీద వున్న అమెరికా కేసుల వివరాలు మొన్నీ మధ్యే బయటపడడంతో, భారతదేశంలో ప్రతిపక్షాలు, అదానీ మీద, కేంద్ర ప్రభుత్వం, అరెస్టుతో సహా, చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాయి. అదానీ, మోదీకి అత్యంత సన్నిహిత పెట్టుబడిదారీ మిత్రుడు కాబట్టి, అతని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోదని ప్రతిపక్షాలకు గట్టి అనుమానాలు!
అదానీ ఇచ్చిన లంచాల వ్యవహారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ వున్న కాలంలో జరిగిందట! ‘జగన్‌కి 1750 కోట్లు’ లంచంగా ముట్టిందట! ఏది ఏమైనా, ఆ లంచాలు ఎవరు ఎవరికి ఇచ్చారో, ఎంత ఇచ్చారో, నోట్ల రూపంలో ఇచ్చారా, బంగారు నాణాల రూపంలో ఇచ్చారా, బహుమతుల రూపంలోనా, ఏ రూపాల్లో ఇచ్చారోబీ ఆ లంచాలు తీసుకున్న వాళ్ళు వాటిని ఎక్కడ ఎలా దాచుకున్నారో– ఆ వివరాలన్నీ మనకి అనవసరం. ‘మనకి’ అంటే, ‘శ్రామిక ప్రజలకు’ అని. శ్రామిక ప్రజలు అంటే, రకరకాల స్థాయిల్లో, ఇటూ, అటూ, మేధా శ్రమలూ, శారీరక శ్రమలూ చేసేవారు అనే కదా? ఆ లంచాలు ఇవ్వడానికి, వేల కోట్ల ధనరాసులు, ఆ లంచాలిచ్చే వ్యక్తికి ఎలా వచ్చాయి, ఎక్కణ్ణించీ వచ్చాయి అన్నదే మనకి ముఖ్యంగా రావలిసిన ప్రశ్న! అయితే, దీనికి సాధారణంగా మనలోనే కొందరు చెప్పుకునేది ఏమిటంటే: ‘ఏముందీ, అదానీకి, అతడి పెట్టుబడుల వల్ల లాభాలు వస్తాయి కాబట్టి, ఆ లాభాల నించే, కొంత ఇస్తాడు’ –అని! కానీ, మనకి అసలు తెలియవలిసింది, లంచాల డబ్బు గురించి కాదు, ‘లాభాల’ డబ్బు గురించే! అయినా, లాభం రావడం చాలా సహజమైన విషయం అయినట్టే, పెట్టుబడికి వడ్డీ లాభాలు రావా, రావొద్దా– అని, ప్రపంచ జనం, ఆర్థికవేత్తలతో సహా అందరూ అనేస్తారు, భావిస్తారు! లాభానికి వున్న మూల కారణం గురించి, దాని రహస్యం గురించి 160 ఏళ్ళ క్రితం, మార్క్స్ వచ్చి చెప్పేవరకూ ఎవరికీ సరిగా తెలీనే తెలీదు. ఈ సోలార్ కరెంటు పరిశ్రమనే ఉదాహరణగా తీసుకుని, ఆ రహస్యం ఏమిటో తెలుసుకో గలం, మార్క్సుని చదివి.ఏ పరిశ్రమలో అయినా, అది ఒక్క నిమిషం నడవాలన్నా, దానికి 2 అంశాలు కావాలి! సోలార్ పరిశ్రమకీ అలాగే, 2 అంశాలే! (1) కరెంటుని తయారు చేయడానికి మొట్టమొదట కావలిసిన ‘సాధనాలు’. ఆ సాధనాలకి ఏవో పేర్లు వుంటాయి. సోలార్ పానల్సూ, మిరర్సూ, ఇన్వర్టర్లూ, వైర్లూ, గ్రిడ్లూ, మీటర్లూ, బ్యాటరీలూ, వగైరా వగైరాలు. ఆ సాంకేతిక వివరాలు దేనికైనా వుంటాయి. అవి అనవసరం. ‘ప్రారంభ పదార్థం’ ఇక్కడ సూర్యుడి నించీ వచ్చే ఎండే! ఎండ బాగాపడే అనేక ఎకరాల, విశాలమైన భూమి కూడా సహజ సాధనంగా కావల్సిందే ఇక్కడ. (2) ఆ సాంకేతిక సాధనాలతో సోలార్ కరెంటుని తయారు చేసి, దాన్ని నిల్వచేసి, దాన్ని పంపిణీ కూడా చేయడానికి ఎంతోమంది ఇంజినీర్లూ, రకరకాల టెక్నీషియన్లూ, నైపుణ్యం గల కార్మికులూ, సాధారణ శ్రమల కార్మికులూ కూడా ఎందరో కావాలి. వాళ్ళకి జీతాలు ఇస్తేనే, వాళ్ళకి పోషణ కదా? కాబట్టి, మొదట సాధనాలకు అయ్యే ఖర్చూ, తర్వాత శ్రామికులకు ఇచ్చే జీతాల ఖర్చూ– ఈ 2 ఖర్చులే ‘పెట్టుబడి’ అవుతాయి. ఈ పెట్టుబడి, ఎంత వుండాలో, జరగవలిసిన పనినిబట్టే కదా? ఎంత భూమిలో, ఎన్ని సాధనాలతో, ఎంత మంది కార్మికులతో, ఎంత ‘సోలార్ కరెంటుని’ తయారు చేయించాలనుకుంటారో, దానిని బట్టి ఎంత డబ్బు కావాలో వుంటుంది. ఉదాహరణకి, బాగా ఎండలు వుండే రాజస్తాన్‌లో, 14 వేల ఎకరాల్లో, సోలార్ పరిశ్రమ పెట్టాలంటే, 50 వేల కోట్లు అవుతుందని ఒక లెక్క–అట! ఆ లెక్కల వివరాల గందరగోళంలోకి మనం, ఇంతకన్నా వెళ్ళొద్దు. ఎందుకంటే, ఎవరు ఎంత పెట్టుబడిని పోగుచేసుకోగలిగితే, దాన్ని బట్టి పరిశ్రమని చిన్నదో, పెద్దదో పెట్టుకుంటారు. ఇక్కడ మన ప్రశ్న: లంచాల్ని ఐదో, పదో కాకుండా, కోట్లలో ఇవ్వాలంటే, వాళ్ళు భారీ పరిశ్రమ పెట్టాలి. దానికి భారీ పెట్టుబడి డబ్బు కావాలి కదా? ఈ గోలంతా ఎందుకంటే, ఏ పరిశ్రమకి అయినా, చివరికి లాభం ఎలా వస్తుందో తెలియడానికి. లాభం గురించి తెలిస్తే, లంచం గురించి తెలుస్తుంది. కాబట్టి, అసలు తెలుసుకోవలిసిన రహస్యం, లాభం ఎలా వస్తుంది?– అనే గానీ, కోట్ల కోట్ల లంచాలు ఎలా ఇస్తారు– అని కాదు. సోలారు కరెంటు పరిశ్రమని ఒక ఉదాహరణగా చెప్పుకుందాం. ఈ పరిశ్రమలో, సోలార్ కరెంటుని తయారు చేయడానికి, సాధనాల కోసం ఖర్చుని 80 అనుకుందాం. ఆ సాధనాలను ఉపయోగిస్తూ, సోలార్ కరెంటు తయారవడానికి అవసరమైన ‘శ్రమలు’ చేసే కార్మికులందరి జీతాలూ కలిసి 20. ఇది రెండో ఖర్చు. 2 ఖర్చులూ కలిసి 80o20=100. ఇదే పెట్టుబడి. కరెంటు తయారైంది. ఇదే కొత్త సరుకు. దీన్ని అమ్మడానికి పెట్టుబడిదారుడే ధరని నిర్ణయిస్తాడు. ఇక్కడ ఈ సరుకు ధర 120. ఈ ధరతో అమ్మకం జరుగుతుంది. 100 ఖర్చుతో తయారు చేసిన కరెంటుకి, 120 ఎలా వచ్చింది? ఆ 20 అదనంగా ఎలా వచ్చిందో, క్లుప్తంగా చెప్పుకోవాలంటే: (1) సాధనాలు 80 విలువ గల శ్రమతో గతంలో తయారయ్యాయి. అవి నిర్జీవమైనవి కాబట్టి, అవి ఏ శ్రమా చెయ్యవు. అందుకే, అవి తమ విలువకంటే, ఎక్కువ విలువని ఇవ్వలేవు. వాటి విలువ 80గానే వుంటుంది గానీ పెరగదు. అయితే, తయారైన సరుకుని (కరెంటుని) 120కి అమ్మినప్పుడు, ఆ 120లో, సాధనాల 80 విలువని తీసివేస్తే, మిగిలిన 40 విలువ ఏమిటి? సాధనాలను ఉపయోగిస్తూ, కార్మికులు, పనిదినం అంతా, కొత్తగా చేసిన శ్రమల విలువ అది. కానీ, యజమాని కార్మికులకు జీతాల పేరుతో ఇచ్చేది 20 విలువ మాత్రమే! పనిదినం 10 గంటలనుకుంటే, మొదటి 5 గంటల్లోనే, కార్మికులు 20 విలువగల శ్రమ చేసేస్తారనుకుందాం. అంటే, వాళ్ళకి యజమాని ఇచ్చే జీతం విలువకి సమానమైన శ్రమ చేసేస్తారన్నమాట! మిగతా 5 గంటలలో కార్మికులు చేసే శ్రమ అంతా, పెట్టుబడిదారీ యజమానికి, డబ్బు తీసుకోకుండా, ఉచితంగా, కార్మికులు అదనంగా ‘శ్రమ’ చేసిపెడుతున్నారని అర్థం! అదే అదనపు విలువ. దాన్నే పెట్టుబడిదారీ ఆర్థికశాస్త్ర భాషలో నాజూగ్గా ‘లాభం’ అంటారు.

# సోనియమ్మ రాజ్యంలో ఇందిరమ్మ సంక్షేమం.!

తెలంగాణలో రేవంత్ సర్కార్ తిరుగులేని ఏడాది పాలన.!!
ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు అప్రతిహతం..ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనలో రేవంత్ ప్రభుత్వం అజరామరం..ప్రజల మోహం చూడని గత ప్రభుత్వ పాలన నుండి నిత్యం ప్రజలతో మమేకం అయ్యే ప్రజా పాలన వరకూ.. ఏడాది స్వల్ప కాలంలోనే ప్రజాపాలన దిశగా రేవంత్ సర్కార్ బలమైన అడుగులు.. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన గత ప్రభుత్వం.. గత ప్రభుత్వం చేసిన అప్పుకు 6500కోట్ల మిత్తీ చెల్లిస్తున్న రేవంత్ ప్రభుత్వం.. ఏడాది కాంగ్రెస్ పాలన, సీఎంగా రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలపై వన్ ఇండియా ప్రత్యేక కథనం. %ూణ% నిరాశ నిస్పృహ నుండి ఎగిసిపడే కెరటం దాకా.! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తికావస్తుంది. పెను సవాళ్లు, సమస్యలను అధిగమించి, బీఆర్ఎస్ అనే మహా వృక్షాన్ని కూకటి వేళ్లతో పెకిలించి, అసాధ్యమనుకున్న గెలుపును సుసాధ్యం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఐనప్పటికీ ఆ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాధరణ పొందడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తి స్థాయిలో విఫలం చెందారు. ఆ తర్వాత రేవంత్ రెడ్డి పీసిసి పగ్గాలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి జవసత్తువలు అందాయి. నిరాశ నిస్పృహలో ఉన్న పార్టీలో ఆశలను చిగురింపజేసారు రేవంత్ రెడ్డి. పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో, శ్రేణుల్లో ఓ భరోసాను కల్పించగలిగారు. ఎన్నికల నగరా మోగిన తర్వాత రేవంత్ మరింత దూకుడు పెంచారు. “ఏడాది పాలనలో రేవంత్ మార్క్ రికార్డు – ఇదీ లెక్క..!!” సామాన్య కార్యకర్త దగ్గర నుండి నాయకుల వరకూ భరోసా కల్పించిన రేవంత్ నాయకత్వం.! తెలంగాణలో అనేక బహిరంగ సభలు నిర్వహిస్తూ రాష్ట్రం ఏ విధమైన దోపిడీకి గురైంది, ప్రజలు ఏవిధంగా మోసానికి గురవుతున్నారు అనే అంశాలను తెలంగాణ ప్రజలకు చెప్పే ప్రయత్నం చేసారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో సీఎంగా కేసీఆర్ ఎలాంటి అవినీతి కార్యక్రమాలు చేస్తున్నారు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేటీఆర్, హరీష్ రావు ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డారనే అంశాలను ప్రతి బహిరంగ సభలో రేవంత్ తెలంగాణ ప్రజలకు చెప్పే ప్రయత్నం చేసారు. కేసీఆర్ ను ఎదుర్కొనే సత్తా రేవంత్ రెడ్డికి ఉందనే అభిప్రాయాన్ని తెలంగాణ ప్రజానికంలో కలిగించడంలో రేవంత్ పూర్తి స్థాయిలో విజయం సాధించారు. ఇంద్రవెల్లి సభ మొదలుకొని మహబూనగర్ బహిరంగ సభ వరకూ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రధానంగా గజ్వేల్ రైతు భరోసా సభలో కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జనాలు కేరింతలు కొట్టారు. ప్రతి సభలో కేసీఆర్ మీద



అణుబాంబులా రెచ్చిపోయిన రేవంత్ రెడ్డి ఆత్మ విశ్వాసానికి తెలంగాణ ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. దీంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఊహించని విజయాన్ని అందిచారు తెలంగాణ ప్రజలు. %ూణ% ప్రగతి భవన్ ను ప్రజాభవన్ గా మార్చడం ఓ సాహసం.! అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్ ఇనుపకంచెను తొలగించి, ప్రగతిభవన్ పేరును జ్యోతీరావుపూలే ప్రజాభవన్ గా మార్చడంతో సీఎం ఎంత సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటారో, ఎంత డైనమిక్ గా పరిపాలన అందిస్తారో తెలంగాణ ప్రజానికానికి చెప్పకనే చెప్పినట్టయ్యింది. ప్రజాభవన్ లో ప్రజావాణి నిర్వహించిన సీఎంకు ఎంత గొప్ప మనసుందో, ఆ మనసువెనక ఎంత మానవత్వం ఉందో అనే చర్చ కూడా చోటుచేసుకుంది. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను జవాబుదారీ తనంతో పరిష్కరించే విధంగా అధికారులను మోటివేట్ చేయడంలో సీఎం విజయం సాధించారు. అందుకే ప్రజావాణి కార్యక్రమం ఇప్పటికి కూడా అప్రతిహతంగా ముందుకు వెళ్తోంది. “తెలంగాణాకు గాల్లో తేలిపోయే శు భవార్త చెప్పిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు!” ఆరు గ్యారెంటీల అమలు ఓ అద్భుతం.! తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల ప్రకటన కూడా కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసొచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద 10లక్షల వరకు ఆరోగ్య భీమా, ఉచిత గ్యాస్, 200వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉద్యోగావకాశాల కల్పన, ధరణి పోర్టల్ రద్దు వంటి కార్యక్రమాలు తెలంగాణలో అద్భుత ఫలితాలనిచ్చాయి. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న లక్షలాది మంది మహిళలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తడం సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు అద్దం పడుతున్నట్టు చర్చ జరుగుతోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమపథకాల రూపకల్పన ఏ ఇతర పార్టీలకు కూడా సాధ్యం కాదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని పథకాల లబ్దిదారులు చర్చించు కుంటున్నట్టు తెలుస్తోంది. రైతు సంక్షేమ ప్రభుత్వానికి ఇంతకన్నా నిదర్శనం ఏంకావాలి.? ప్రజా ప్రభుత్వం రైతు రాజ్యంలో ప్రజా సంక్షేమం కోసం కట్టుబడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి కోసం విడుదల చేసిన నిధుల వివరాలు ఒకసారి చూస్తే రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వం అంకితభావం అవగతమవుతుంది. రుణమాఫీ : ? 18,000 కోట్లు, రైతు భరోసా : ? 7,625 కోట్లు, రైతుబీమా : ? 1,455 కోట్లు,పంటలబీమా : ? 1,300 కోట్లు, ఉచితవిద్యుత్ : ?10,444 కోట్లు, సన్న వడ్ల బోనస్ : ? 5,040 కోట్లు. లోటుబడ్జెట్ లో ఉన్న రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఒకే ఒక ఏడాదిలో అమలు చేసిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అనే చర్చ జరుగుతోంది. రేవంత్ రెడ్డి విజయంతో నిరాశలో హేమాహేమీలు.! తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జరిగిన శాసనసభ సామావేశాలకు ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావడానికి అంతగా ఆసక్తి చూపించలేదు. ఎల్పీ నాయకుడుగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కూడా శాసనసభకు రావడానికి విముఖత వ్యక్తం చేసారు. స్పీకర్ ఛాంబర్ లో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రశేఖర్ రావు మళ్లీ అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ఈ క్రెడిబిలిటీ అంతా సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రశేఖర్ రావులో ఓ రకమైన భయాన్ని, అభద్రతాభావాన్ని తీసుకురావడంలో విజయం సాధించారు. 2023డిసెంబర్ 7వ తారీఖున రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరునాడే చంద్రశేఖర్ రావు ప్రమాదవశాత్తూ పడిపోవడం, తొంటి ఎముక విరిగి ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం, బెడ్ మీద ఉన్న చంద్రశేఖర్ రావును సీఎం హోదాలో రేవంత్ రెడ్డి పరామర్శించడానికి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలుగా మిగిలిపోయాయి. శాసనసభలో రేవంత్ సర్కార్ ను ఇరుకున పెట్టే కుటిల యత్నం.! శాసనసభలో రేవంత్ సర్కార్ ను ఇరకున పెట్టేందుకు మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ సభా నాయకుడిగా రేవంత్ రెడ్డి వారి వ్యూహాలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సీఎంగా చంద్రశేఖర్ రావు చేసిన దుబారా, విచ్చలవిడిని ప్రజలముందుంచారు సీఎం. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, ధరణిలో జరుగుతున్న తప్పులు, అధికార పార్టీ నేతల భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, పబ్బులు, గంజాయి, డ్రగ్స్ తదితర అంశాలపై రేవంత్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రశేఖర్ రావుతో సహా సభలో అడుగుపెట్టిన కీలక నాయకులందరికి రేవంత్ రెడ్డి తనదైన రీతిలో సమాధానం చెప్పడంతో బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గక తప్పలేదు. మూసీ పునరుజ్జీవ పథకం ఓ బృహత్కర కార్యం.! ఇక తెలంగాణలో చెరువు ప్రాంతాలను పరిరక్షించే క్రమంలో హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలను తొలంగించారు అధికారులు. ఇందుకోసం ఓ పటిష్టమైన వ్యవస్థను రూపొందించారు రేవంత్ రెడ్డి. నిబద్ధతతో పనిచేసే ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను హైడ్రా కమీషనర్ గా నియమించారు సీఎం. దీంతో నగరంలోని చెరువు ప్రాంతాల్లో పర్యటించిన రివెన్యూ అధికారులు చాలా వరకు అక్రమనిర్మాణాలను తొలగించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల నిరుపేదలు కొంత ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. ఇళ్లు రోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూంలు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ అంశాన్ని కూడా ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రేవంత్ రెడ్డి విధానాలను తప్పు బట్టే ప్రయత్నం చేసారు. ఆ తర్వాత మూసీ పునరుజ్జీవ పథకాన్ని కూడా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకించే ప్రయత్నం చేసాయి. బీజేపీ ఓ అడుగు ముందుకేసీ మూసీ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి దుర్గంధం లేదని, దోమల బెడద లేదని చెప్పే ప్రయత్నం చేసి అబాసుపాలయ్యారు బీజేపి నేతలు. సాహసోపేత సీఎంకు ఆకాశమే హద్దు.! తెలంగాణలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారు. తన జన్మదినం రోజున ఏ ఫైవ్ స్టార్ హోటల్లోనో కేకులు కట్ చేస్తూ, బోకేలందుకుంటూ కాలక్షేపం చేయకుండా యాదగిరి గుట్టలో దేవుడి ఆశీర్వాదం తీసుకుని నేరుగా మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదో బృహత్కర నిర్ణయంగా తెలంగాణ ప్రజానికంలో చర్చ జరిగింది. మూసీ అంశంలో ఎన్నో విమర్శలు గుప్పిస్తున్న బీఆర్ఎస్, బీజేపి వైఖరికి సీఎం రేవంత్ రెడ్డి ఏమాత్రం వెనకడువేయలేదు. మూసీ పునరుజ్జీవం చేసి తీరుతామని ఘంటాపథంగా చెప్పడం పట్ల సీఎం ఎంత స్పష్టంగా ఉన్నారనే సంకేతాలు పంపించారు. దీంతో రేవంత్ రెడ్డి విధానాలు తెలంగాణ ప్రజలకు మరింత దగ్గరైనట్టు చర్చ జరుగుతోంది.

# విజయవంతంగా జరిగిన సిపిఐ ఆల్ ఇండియా ప్లీనం



2024 నవంబర్ 22 నుండి 24 వరకు పంజాబ్‌లోని బర్నాలాలో ప్లీనం జరిగింది సిపిఐఆల్ ఇండియా ప్లీనం నవంబర్ 22 నుండి 24 వరకు పంజాబ్‌లోని బర్నాలాలోని సంత్ రామ్ ఉదాసి నగర్ (తార్‌షీల్ చౌక్), అమర్ షాహిద్ బియాంత్ సింగ్ మూమ్ హాల్ (తార్‌షీల్ భవన్)లో జరిగింది. ఈ అఖిల భారత ప్లీనం యొక్క కార్యకలాపాలు, చర్చలు మరియు ముఖ్యమైన నిర్ణయాలలో దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో ఉన్న ప్రతినిధులు, 15 రాష్ట్రాల నుండి ఎన్నికైన మరియు ప్రాతినిధ్యం వహించిన వందమందికి పైగా ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు.
నవంబర్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు కామ్రేడ్ సంత్ రామ్ ఉదైసి నగర్ (తార్‌షీల్ చౌక్)లో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పి జె జేమ్స్ అంతర్జాతీయ శ్రామిక ఎర్ర జెండా ఎగురవేయడంతో ప్లీనం లాంఛనంగా ప్రారంభమైంది. పంజాబ్‌కు చెందిన ప్రతినిధులు సహచరుల ఉత్సాహభరితమైన విప్లవ నినాదాలతో సభ ప్రారంభమైంది. జనరల్ సెక్రటరీ సంక్షిప్త ప్రసంగం తర్వాత, ఇప్పటివరకు చరిత్రలో పీడిత వర్గ మరియు బహుజనుల విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారకార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ లభ్ సింగ్ అధ్యక్షతన అమర్ షాహిద్ బియాంత్ సింగ్ మూమ్ హాల్ (తార్‌షీల్ భవన్)లో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ ప్రారంభమైంది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పీజే జేమ్స్ బహిరంగ సభను ప్రారంభించారు. కా. పి జెమ్స్ అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయిలలో నయా ఫాసిస్ట్ దాడి ప్రమాదకర స్థాయిలో తీవ్రరూపం దాల్చుతున్న ప్రస్తుత క్లిష్ట సమయంలో పంజాబ్‌లో జరిగిన అఖిల భారత ప్లీనం రాజకీయ ఔచిత్యాన్ని గురించి పి జె జేమ్స్ నొక్కిచెప్పారు. ఈ బహిరంగ సభలో పార్టీకి చెందిన పలువురు నేతలు కూడా ప్రసంగించారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ తుహిన్ స్వాగతం పలికి సభను నిర్వహించారు. ప్లీనం డెలిగేట్ సెషన్ ప్రెసిడియం, స్టీరింగ్ కమిటీ, మినిట్స్ మరియు అనువాద ప్యానెల్‌ల ప్రదర్శన మరియు ఆమోదంతో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. ప్లీనం చర్చకు మరియు తుది నిర్ణయం కోసం కేంద్ర కమిటీ ముసాయిదా ప్లీనం పత్రాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సమర్పించారు. ప్లీనం మరియు దాని ముసాయిదా పత్రం 2011లో దాని 9వ కాంగ్రెస్ నుండి 2022లో 12వ కాంగ్రెస్ వరకు పార్టీ కార్యకలాపాలను పునఃసమీక్షించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దాని రాజకీయ మరియు సైద్ధాంతిక సమస్యలను స్వీయ–విమర్శనాత్మకంగా విశ్లేషించి, దానిని సాధించే మార్గంలో మరింత పటిష్టంగా ముందుకు సాగడానికి ప్రయత్నించింది. తక్షణ దీర్ఘకాలిక పనులను క్లినం రూపొందించుకుంది. ముసాయిదా పత్రం సమర్పించిన తర్వాత నవంబర్ 22వ తేదీ రాత్రి 8 గంటల వరకు లోతైన చర్చ జరిగింది. సమర్పించిన ముసాయిదా పత్రంపై చర్చ నవంబర్ 23న ఉదయం 9 గంటలకు తిరిగి ప్రారంభమైంది, ఇది రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. చివరి రోజైన నవంబర్ 24న, ప్రతినిధుల చర్చ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. 3 రోజుల్లో జరిగిన ఈ సుదీర్ఘ చర్చలో దాదాపు సగం మంది ప్రతినిధులు, 47 మంది సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర కమిటీ తరపున, ప్రతినిధులు లేవనెత్తిన అన్ని అంశాలకు జనరల్ సెక్రటరీ సమాధానమిచ్చారు. ప్రతినిధుల వివిధ నిర్మాణాత్మక సూచనలను పొందుపరిచిన తర్వాత ప్లీనం పత్రాన్ని ప్లీనం సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్లీనం 7 తీర్మానాలను ఆమోదించింది – ఫాసిజంపై, ట్రంప్ విజయంపై, పాలస్తీనా విముక్తి పోరాటానికి సంఘీభావంగా, సిపిఐ(ఎం.ఎల్) రెడ్‌స్టార్‌పై ఎం ఎల్ పి డి( జర్మనీ కమ్యూనిస్టు పార్టీ)దూషణాత్మక దాడిని ఖండిస్తూ, భారతదేశంలోని తాజా ఎన్నికల ఫలితాల నుండి రాజకీయ పాఠాలు, హిందూత్వ తీవ్ర దాడిపై వైనాడు (కేరళ)గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు, దళితులు, ఆదివాసీలు మరియు మహిళలపై ఫాసిస్ట్ కొండచరియల విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని – క్లియనం ఏకగ్రీవంగా తీర్మానించింది. రిజిస్ట్రేషన్ కమిటీ తరపున పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సౌర క్రెడెన్షియల్ రిపోర్టును సమర్పించారు. పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ కామ్రేడ్‌లతో కూడిన రిసెప్షన్ కమిటీని పార్టీ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ లభ్ సింగ్ పరిచయం చేశారు. ఈ ప్లీనరీని చక్కగా పూర్తి చేసిన రిసెప్షన్ కమిటీ మొత్తం బృందానికి ప్రిసీడియం మరియు సెంట్రల్ కమిటీ తరపున, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిసీడియంలోని 7 మంది సభ్యుల ప్యానెల్ తరపున, కామ్రేడ్ ఆర్ .మానసయ్య అఖిల భారత ప్లీనం సాయంత్రం 6.30 గంటలకు ముగిసినట్లు ప్రకటించారు. పార్టీ జెండాను అవనతం చేసేందుకు సంత్ రామ్ ఉదైసి నగర్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వైపు కవాతు చేయాలని ప్రతినిధు లందరినీ ప్రిసీడియం అభ్యర్థించింది. ప్రతినిధుల అందరి నుండి ఉత్సాహభరితమైన నినాదాల నేపథ్యంతో, పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పి జె జేమ్స్ జెండాను అవనతం చేశారు.తర్వాత ప్రతి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు వివిధ భారతీయ భాషలలో కమ్యూ నిస్ట్ ఇంటర్నేషనల్ గీతాన్ని ఆలపించారు. ప్రతినిధులందరూ, ప్రముఖ సహచరులు మరియు అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, పార్టీ సైద్ధాంతిక–రాజకీయ పంథా ఆధారంగా ప్లీనం నిర్ణయాలతో ముందుకు సాగాలని మరియు దాని కర్తవ్యాల మార్గంలో పోరాటాన్ని ఉధృతం చేయాలని గట్టిగా నిర్ణయించుకుని తమ స్థానాలకు తిరిగి వచ్చారు.

**మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ**

# భక్త జన కల్పవల్లి

భక్తి



డిసెంబర్ 2నుంచి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు
తెలుగు నెలల్లో తొమ్మిదోదైన మార్గశిర మాసంతో హేమంత ఋతువు ఆరంభం అవుతుంది. భగవద్గీతలో ‘మాసానాం మార్గశీర్షోహం’ అన్నాడు శ్రీకృష్ణుడు. అందుకే ఈ నెలను సాక్షాత్తూ విష్ణుస్వరూపంగా పరిగణిస్తారు. ఇది లక్ష్మీప్రదమైన మాసం కూడా. మార్గశిర మాసం, అందునా గురు(లక్ష్మి)వారం శ్రీమహాలక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైనవి. మార్గశిర లక్ష్మివారాల్లో ఆమెను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసం ఉంది. అందుకే ఆ రోజుల్లో ఆ తల్లి అనుగ్రహాన్ని పొందడానికి నోములు చేసుకుంటారు. మహాలక్ష్మి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. అటువంటి ఆలయాల్లో మహారాష్ట్రలోని కొల్హాపూర్ ఆలయం ప్రసిద్ధమైనది కాగా... విశాఖపట్నంలోని శ్రీ కనకమహాలక్ష్మి సన్నిధి కూడా ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.
నగరానికి రక్షగా...
విశాఖపట్నం ఒకప్పుడు కళింగ గజపతుల పాలనలో ఉండేదని, రాజ్య రక్షణ కోసం సాగరతీరంలోని ఒక కొండ మీద బురుజు నిర్మాణం చేపట్టారని, తవ్వకాలు జరుపుతుండగా శ్రీమహాలక్ష్మి విగ్రహం బయటపడిందని, దాన్ని కొండకు సమీపంలో ప్రతిష్ఠించారనీ ఒక కథ ఉంది. అమ్మవారు కొలువైన ప్రాంతాన్ని ఇప్పటికీ బురుజుపేటగానే వ్యవహరిస్తారు. కాగా కనకమహాలక్ష్మి ఆవిర్భావం గురించి మరో కథనం కూడా వినిపిస్తుంది. తమోగుణంతో నిండిన ఒక శక్తికి శివభక్తుడైన వ్యక్తి మీద ఆగ్రహం కలిగింది. అతణ్ణి తన వజ్రాయుధంతో చంపడానికి సిద్ధమయింది. అప్పుడు శివుడు సాక్షాత్కరించి, అదే వజ్రాయుధంతో ఆ శక్తి చేతులు నరికి, ఆమెలోని తమోగుణాన్ని నిష్ఫలం చేసి, కనకమహాలక్ష్మిగా నామకరణం చేశాడట. అప్పుడు ఆ శక్తి శాంతించింది, కరుణతో నిండిపోయింది. పరమ శివుడి ఆజ్ఞ మేరకు ప్రజల ఆలనా, పాలనా చూడడమే సంకల్పంగా అక్కడ కొలువయింది. ప్రజలకు రక్షణ శక్తిగా ఉండడానికి వీలుగా తనకు ప్రత్యేకంగా ఆలయం నిర్మించవద్దని ఆదేశించిందనీ. కుల, మతాలకు అతీతంగా అందరూ స్వయంగా తనను ఆరాధించుకోవచ్చనీ, ఎటువంటి ప్రతిబంధకాలు కల్పించవద్దని శాసించిందనీ చెబుతారు. ఆ ప్రకారం అమ్మవారి విగ్రహానికి పైన పైకప్పు లాంటిది ఏదీ ఉండదు. ఇప్పటికీ భక్తులు తమ స్వహస్తాలతోనే అమ్మవారికి పూజలు చేస్తారు.
నెల రోజుల వేడుక...
విశాఖపట్టణం ఒకప్పుడు చిన్న ఊరు. ఆంగ్లేయుల కాలంలో బాగా అభివృద్ధి చెందింది. ఆ సమయంలో... బురుజుపేటలో రోడ్డు విస్తరణ కోసం... రోడ్డుకు అడ్డంగా ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని ఒక పక్కకు జరిపారు. వెంటనే ఆ ప్రాంతంలో ప్లేగు వ్యాధి ప్రబలింది. అనేకమంది మృత్యువాత పడ్డారు. అమ్మవారిని కదిలించిన కారణంగానే ఈ విపత్తు వాటిల్లిందన్న ప్రజల ఆందోళనకు అధికారులు స్పందించి, అమ్మవారిని యథాస్థితికి చేర్చారు. వెంటనే వ్యాధి తగ్గడంతో ప్రజల్లో విశ్వాసం మరింత గాఢమయింది. ఆనాటి నుంచి అమ్మవారిని కొలిచే భక్తుల సంఖ్య పెరిగింది. శ్రీ కనకమహాలక్ష్మి ఖ్యాతి దశదిశలా పాకింది. అమ్మవారికి ప్రియమైన మార్గశిరంలో మాసోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ముఖ్యంగా లక్ష్మివారాల్లో రోజంతా ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ నెలరోజుల్లో లక్షలాదిమంది అమ్మవారిని దర్శించుకుంటారు. మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు చేస్తారు. భక్తులపాలిట కల్పవల్లిగా... సిరులు అందించే సౌభాగ్యప్రదాయినిగా కనకమహాలక్ష్మి ఆరాధిస్తారు.

## బొద్దు ముద్దు కాదు



పిల్లలు ముద్దుగా బొద్దుగా ఉండాలి అని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అయితే పిల్లల బరువు వాళ్ల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు అవరోధం కాకుండా చూసుకోవాలి. ఊబకాయానికి ఆస్కారం లేని పిల్లల పోషకాహారం మీద ప్రతి తల్లీ దృష్టి పెట్టాలి.శారీరక శ్రమ కొరవడడం, బయటి ఆహారం తినే అలవాటు పెరగడం పిల్లల ఊబకాయానికి ప్రధాన కారణాలు. అలాగే ల్యాప్‌టాపలు, సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేయడం, చక్కెర, మైదాలతో తయారయ్యే చిరుతిళ్లు, పానీయాలు తాగే అలవాటు కూడా పిల్లల్లో పెరిగిపోతోంది. వీటన్నిటి వల్ల పిల్లల్లో ఊబకాయ సమస్య పెరిగిపోతోంది. కానీ పిల్లల భోజనానికి కొన్ని పోషక నియమాలున్నాయి. వాళ్ల భోజనంలో 30% పిండిపదార్థాలు, 30% కూరగాయలు, ఆకుకూరలు, 20% పండ్లు, 15 నుంచి 20% మాంసకృత్తులు, 5 నుంచి 10% (500 మిల్లీలీటర్లు) పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. రోజుకు రెండు సార్లు పండ్లు, ప్రతి భోజనంలో కూరగాయలు, వయసును బట్టి రోజుకు ఒకసారి నట్స్‌ను నేరుగా అందించడం లేదా పొడి చేసి పాలలో కలిపి ఇవ్వడం చేస్తూ ఉండాలి. ఏడాది వయసు దాటిన పిల్లలైతే రెండేళ్ల వయసొచ్చేవరకూ వెన్న తీయని పాలు ఆ తర్వాత వెన్న తీసిన పాలు ఇవ్వాలి. వంట నూనెల విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీలైనంతవరకూ గానుగ నూనెలు వాడుకోవాలి. అలాగే నూనెలో ముంచి వేయించిన పదార్థాలు తగ్గించాలి. వాడిన నూనెనే మళ్లీ మళ్లీ వాడే అలవాటు మానుకోవాలి. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తే స్థూలకాయం దరి చేరదు.

# హల్దీ వేడుకలో పసుపు బట్టలు ఎందుకు ధరిస్తారో తెలుసా..

హిందూ మతంలో వివాహ సమయంలో అనేక రకాల ఆచారాలు నిర్వహిస్తారు. ఇందులో వధూవరులకు పసుపు పూయడంతో పాటు ఇతర వ్యక్తులు కూడా ఒకరికొకరు పసుపు రాసుకుని సంబరాలు చేసుకుంటారు. వివాహాలలో పసుపును పూసే ఆచారం సాంస్కృతిక, మతపరమైన, శాస్త్రీయ ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ ఆచారం భారతీయ సంప్రదాయంలో చాలా ప్రత్యేకమైనది. ప్రతి హిందూ వివాహ సమయంలో నిర్వహిస్తారు. అయితే, పసుపుకు సంబంధించిన ఆచారం ఎందుకు అంత ముఖ్యమైనదో తెలుసా? దీని గురించి ఆసక్తికరమైన సమాచారాన్ని తెలుసుకుందాం..

**మత కోణంలో పసుపు శాస్త్రం..**

పసుపును హిందూ మతంలో చాలా పవిత్రంగా భావిస్తారు . అందువల్ల వధూవరులను శుద్ధి చేయడానికి వివాహానికి ముందు ఈ ఆచారం నిర్వహిస్తారు. ఇది కాబోయే వధూవరుల భవిష్యత్తు జీవితాన్ని ఆనందంగా ఉండేలా చేస్తుంది. ఈ ఆచారం ఉద్దేశ్యం వారి జీవితంలో ప్రతికూలతను వదిలించుకోవడమే. వివాహానికి ముందు పసుపును ఉపయోగించడం వల్ల వధూవరులకు విష్ణువు, బృహస్పతి అనుగ్రహం లభిస్తుందని నమ్ముతారు.


ఎలాంటి చెడు దృష్టి..

పెళ్లి వేడుకలో అందరి దృష్టి వధూవరులపైనే ఉంటుంది. పసుపును పూయడం వల్ల వధూవరులపై ఎలాంటి చెడు ప్రభావాలు పడకుండా ఉంటుందని నమ్ముతారు. హల్దీ వేడుకల సమయంలో పసుపు రంగు దుస్తులను ధరిస్తారు. ఇలా పసుపు రంగులోని దుస్తులు, పసుపును ఉపయోగించడం వల్ల వివాహ వేదికలో ఎలాంటి ప్రతికూల ప్రభావాలు పడకుండా చేస్తుంది. కాబట్టి, వివాహానికి ముందు హల్దీ వేడుక చేయడం చాలా ముఖ్యం. పసుపును ఉపయోగించడం వల్ల వధూవరుల చర్మం కాంతివంతంగా మారుతుంది. అంతేకాకుండా అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుండి పసుపు మనల్ని రక్షిస్తుంది. పసుపులో చర్మాన్ని మెరిసేలా చేసే అనేక గుణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందుకే పెళ్లికి ముందు పసుపు వేడుక నిర్వహిస్తారు.











# పేపర్‌కి ప్రాణం పోస్తోంది!

**ఆమె చేతులు అద్భుతాలు చేస్తాయి. రంగు రంగుల కాగితాలు, అట్టముక్కల వ్యర్థాలు ఆమె చేతిలో అందమైన బొమ్మలుగా రూపుదిద్దుకుంటాయి. తూర్పుగోదావరి జిల్లా కొండెవరం గ్రామానికి చెందిన జగతా ఎన్వీఎల్ సురేఖ ప్రతిభ ఇది.**



సురేఖకు చిన్నప్పటి నుంచే బొమ్మలంటే ఆసక్తి. కాగితాలతో వివిధ రకాల కళారూపాలను తయారు చేసేది. ఆమెతో పాటు ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ఉద్యోగం చేస్తూ కూడా ఖాళీ సమయంలో పేపర్‌తో బొమ్మలు తయారు చేసేది. ఆర్ట్స్, హ్యాండీక్రాఫ్ట్స్‌పై ఉన్న మక్కువతో ఖాళీ సమయంలో రకరకాల కాగితాలతో పది అడుగుల త్రీడీ బొమ్మలను తయారు చేసే నైపుణ్యాన్ని సొంతం చేసుకుంది. యూట్యూబ్‌లో చూస్తూ క్విల్లింగ్ నైపుణ్యాన్ని సంపాదించింది. క్విల్లింగ్ బొమ్మలు తయారు చేయడం ప్రారంభించి, కొద్ది సమయంలోనే గుర్తింపు సాధించింది. వివిధ రకాల కళాకృతులను తయారు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాలని ప్రయత్నం చేస్తోంది. ప్రేమకు చిహ్నమైన రాధాకృష్ణులు, సకుటుంబ సపరివార సమేతంగా వినాయక చవితికి వినాయకుడిని ఆహ్వానించే చూపించే బొమ్మలు, ప్రకృతి సౌందర్యాన్ని తలపించే సీతాకోకచిలుక వస్త్ర ధారణలో అమ్మాయి, తండ్రి చేతులమీద కూతురిని నిలబెట్టుకొనే బొమ్మ, మొక్కలను నాటాలనే సందేశాన్ని ఇస్తూ ఒక అమ్మాయి మొక్కను పట్టుకొనే బొమ్మ... ఇలా రకరకాల బొమ్మలతో ఆకట్టుకుంటోంది సురేఖ.

బాహుబలిని క్విల్లింగ్ పేపర్‌తో తయారు చేసి తన నైపుణ్యాన్ని చాటుకుంది. భిన్నత్వంలో ఏకత్వం చాటిచెప్పే హిందు, క్రిస్టియన్, ముస్లిం అమ్మాయిల బొమ్మలను తయారు చేసి చక్కని సందేశాన్ని ఇస్తోంది. హిందూ సంస్కృతికి అద్దం పట్టేలా వివిధ వస్త్ర ధారణలతో అమ్మాయి బొమ్మలను తయారు చేసి మన్ననలు అందుకుంటోంది. ఇంటర్ స్టేట్ లెవెల్ హ్యాండీక్రాఫ్ట్స్ పోటీల్లో బహుమతులు సాధించింది. "ఆన్‌లైన్ పోటీల్లో నేను తయారుచేసిన బొమ్మలకు బహుమతులు వచ్చాయి. క్విల్లింగ్ ఆర్ట్‌లో ప్రధానంగా క్విల్లింగ్ నీడిల్‌తో తయారు చేశాను. బాహుబలి, రాధాకృష్ణ బొమ్మలు ఆ కోవకు చెందినవే" అని అంటుంది సురేఖ. బొమ్మలు తయారుచేయడంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా ఉందని చెబుతుంది. భవిష్యత్తులో పేపర్ బొమ్మల తయారీ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పేపర్ క్విల్లింగ్ ఆర్ట్‌ను అభివృద్ధి చేసే ఆలోచనలో ఉంది సురేఖ.

**అదే నా లక్ష్యం**

రకరకాల క్విల్లింగ్ బొమ్మలతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం పొందాలని ప్రయత్నిస్తున్నా. నా స్నేహితులు కూడా పేపర్‌బొమ్మలు తయారు చేస్తూ నాకు సహాయపడుతున్నారు. వచ్చే నెలలో జరిగే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో క్విల్లింగ్ బొమ్మలను ప్రదర్శిస్తాను.

**క్విల్లింగ్‌తో త్రీడీ బొమ్మలు...**

పేపర్‌ను రోలింగ్ చేయడాన్ని క్విల్లింగ్ అంటారు. ఈ బొమ్మలు తయారుచేయడం అంత ఈజీ కాదు. బొమ్మల భాగాలు తయారు చేసేందుకు ఒక్కొక్క భాగాన్ని రోలింగ్ చేయాలి. అలా రోలింగ్ చేసేందుకు ఓర్పు, సహనం ఉండాలి. తేలిక పాటి బొమ్మ తయారు చేయడానికి ఒక రోజు పడితే, మనిషిని పోలిన ఆకారంలో అచ్చు గుద్దినట్టుగా బొమ్మ తయారుచేసేందుకు రెండు, మూడు రోజులు పడుతుంది. కాస్త పెద్ద సైజు బొమ్మ చేయాల్సి వస్తే మూడు నుంచి ఐదు రోజులు పడుతుంది. బొమ్మల ముఖాలు, తల భాగాలను అచ్చుగుద్దినట్టు క్విల్లింగ్‌తో తయారు చేయడం సురేఖ ప్రత్యేకత. త్రీడీ బొమ్మలే కాకుండా ఫ్రేమ్స్, వాల్ హ్యాంగింగ్స్ వంటి గృహోపకరణాలను పేపర్ క్విల్లింగ్‌తో చేస్తారు. "నేను తయారుచేసిన బొమ్మలు నిజమైన వాటిలా అనిపించేలా ఉండాలన్నది నా తపన. గ్రామాలలో ఈ బొమ్మల గురించి పెద్దగా తెలియదు. అందరూ ఈ కళ గురించి తెలుసుకోవాలి" అని అంటుంది సురేఖ.

## మహిళలు - పోషకాలు!



మహిళలకు కొన్ని పోషకాలు అత్యవసరం. వీటి లోపం ఏర్పడితే కీలకమైన జీవక్రియలు అదుపు తప్పుతాయి. కాబట్టి పోషకాలు, వాటి అవసరాల గురించి అవగాహన ఏర్పరుచుకోవాలి.

**ఇనుము:** ఇనుము శక్తినిస్తుంది. ఆక్సిజన్ శరీరంలో సక్రమంగా ప్రసరించడానికి కూడా ఇనుము అవసరమే! వ్యాధినిరోధకశక్తి, కండరాల పనితీరు మెరుగ్గా ఉండాలన్నా తగుమాత్రం ఇనుము తీసుకోవడం తప్పనిసరి.

**బి12:** మెదడు, నాడీవ్యవస్థ, రక్తకణాల పనితీరుకు బి12 సరిపడా ఉండాలి. శరీరం హుషారుగా ఉండాలంటే బి12 తగు ప్రమాణాల్లో శరీరానికి అందాలి.

**బయోటిన్:** చర్మం, వెంట్రుకలు, గోళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత బయోటిన్ అందేలా చూసుకోవాలి. నాడీ, జీర్ణ, గుండె సంబంధ జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా ఈ పోషకం అందాలి.

**క్యాల్షియం:** బలమైన ఎముకల కోసం క్యాల్షియం అవసరం. గుండె, కండరాలు, నాడులు చురుగ్గా పని చేయాలన్నా క్యాల్షియం సరిపడా తీసుకోవాలి.

**మెగ్నీషియం:** నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం దొరకాలన్నా, నెలసరి సమస్యలు తొలగాలన్నా, నీరసం, ఒళ్లు నొప్పులు వదలాలన్నా మెగ్నీషియం సమృద్ధిగా తీసుకోవాలి.

# పూసా వసూల్



**ఫ్యాషన్: తెల్లని ముత్యాలుఒక్కొక్కటి ఒక్కో తీరుగుట్టపూసలని వాటికి పేరుఒక్కో పూస చేర్చిఒద్దికగా అల్లితేఆ పూస గుచ్చిన అందాన్నిచూసినవారు ఒళ్లంతా కళ్లు చేసుకోవాల్సిందే! వేడుక ఏదైనా పూసలు మేనును మెరిపించాల్సిందే!ప్రతి పూసా చూపులలెక్కలు వసూల్ చేయాల్సిందే!**





గుట్ట పూసల హారాలు పట్టు చీరల మీదకు ఎంత అందంగా ఉంటున్నాయో తెలిసిందే కదా! పెళ్లి, పండగ సంప్రదాయ వేడుకల్లో గుట్టపూసల ఆభరణాల ధరించడం ఇప్పుడు ట్రెండ్ అయ్యింది. అయితే, వీటి ఖరీదు ఎక్కువే! గుట్టపూసల ఆభరణాన్ని భర్తీ చేయడానికా అన్నట్టుగా ఇప్పుడు మగ్గం వర్క్‌లో గుట్టపూసలతో చేసిన ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌లు అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

ఒకే పరిమాణంలో కాకుండా ఇష్టం వచ్చిన తీరులో ఉండే గుట్టపూసల(ముత్యాలు)ని హారంగా చేసి, అతివ మెడను అందంగా అలంకరించారు ఆభరణాల నిపుణులు. అదే థీమ్‌ని తెల్లని పూసలతో పట్టుచీర జాకెట్ల మీద ముచ్చట గొలుపుతున్నారు ఎంబ్రాయిడరీ డిజైనర్లు. ఈ డిజైన్‌లో ఎన్ని పూసలు ఎక్కువ వాడితే అంత ఖరీదు అని గుర్తించాలి. సింపుల్ లేదా గ్రాండ్ డిజైన్ అనేది బడ్జెట్ చీర హంగును బట్టి డిసైడ్ చేసుకోవచ్చు. ఎంత చిన్న డిజైన్ అయినా గుట్టపూసల డిజైన్ వేడుకలో హైలైట్‌గా నిలుస్తుంది.

**కుందన్స్‌తో కనువిందు**

ఎరుపు, పసుపు, పచ్చ కుందన్స్‌తో మరింత అందంగా దోస్తీ కడుతున్నాయి తెల్లని పూసలు. వీటికి జరీ జిలుగులు కూడా తోడై కొత్త సింగారాలతో వయ్యారాలు పోతున్నాయి.

**పట్టు చీర అంచు మీద**

నాటి రోజుల్లో పట్టుచీరలోనే వచ్చే కాంబినేషన్ బ్లౌజ్‌ను డిజైన్ చేయించుకునేవారు. ఆ స్టైల్ పాత బడి మూలన పడింది. అయితే, ఇటీవల మళ్లీ ఈ తరహా స్టైల్ వెలుగులోకి వచ్చింది. పట్టు చీర అంచు ఉండే పొడవు చేతులకు గుట్టపూసలతో చేసిన డిజైన్ అదనపు హంగులతో ఆకట్టుకుంటుంది. దీంతో ఓల్డ్ అని మూలన పడేసిన స్టైల్ ఇప్పుడు 'వావ్' అనిపిస్తోంది.

**కాసుల కాంబినేషన్**

లక్ష్మీ కాసులతో డిజైన్ చేసిన మగ్గం వర్క్‌లు తెలిసినవే! ఇప్పుడు అందంగా ఉండే గుట్టపూసల డిజైన్‌కి అదనంగా కాసులను కూడా వాడి మరింత ఆకర్షణీయంగా డిజైన్ చేస్తున్నారు.

**ముదురు రంగులు**

ముదురు ఎరుపు, నీలం, పచ్చ, గులాబీ రంగు పట్టు ఫ్యాబ్రిక్‌లు పూసల డిజైన్‌కి బాగా నప్పుతాయి. తెల్లటి ముత్యాలు, పూసలను ఈ డిజైన్ ఔట్‌లెట్‌గా వాడుతారు. ముదురు రంగు ఫ్యాబ్రిక్ అయితే తెల్లటి పూసల హంగులు మరింత బాగా కనిపిస్తాయి.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. రెండుశాతంపైగా పెరిగిసిన పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు..

**ముంబై-నవభూమి:** భారతీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలతో పాటు మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, బ్లూ చిప్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ పాయింట్ల వద్ద 80,529.20 లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,244.78 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,949.10 వరకు పెరిగింది. చివరకు 597.67 పాయింట్ల లాభంతో 80,845.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 181.10 పాయింట్లు పెరిగి.. 24,457.15 వద్ద స్థిరపడింది.



ట్రేడింగ్‌లో దాదాపు 2,647 షేర్లు పురోగమించగా.. 1,190 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ టాప్ గెయినర్స్ నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హీరో మోటోకార్ప్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సన్ ఫార్మా నష్టపోయాయి. సెక్టార్లలో ఎఫ్ఎంసీజీ మినహా, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి రెండు శాతానికిపైగా పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కో శాతం చొప్పున వృద్ధిని నమోదు




# ఇంకా ప్రజల వద్దే రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు : ఆర్బీఐ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి నవంబర్‌లో వ్యాపారం ముగిసే సమయానికి చలామణి నుంచి దాదాపు 98.08 శాతం మేర రూ.2వేల నోట్లుతిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది.

కాగా, 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది.

అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ.2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

## లాభాల బాటలో దేశీయ సూచీలు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




**ముంబై-నవభూమి:** దేశీయ సూచీలు లాభాల జోరును కొనసాగిస్తున్నాయి. ఫైనాన్స్, బ్యాంకింగ్ స్టాక్స్ రాణిస్తుండడం, స్మాల్ అండ్ మిడ్ క్యాప్‌లో పెట్టుబడులు స్టాక్ మార్కెట్లకు కలిసి వస్తోంది. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు పాజిటివ్‌గా ట్రేడ్ అవుతుండడం దేశీయ సూచీలపై సానుకూల ప్రభావాన్ని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్ అదే జోరును కొనసాగిస్తోంది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది

మంగళవారం ముగింపు (80, 248)తో పోల్చుకుంటే దాదాపు 170 పాయింట్ల లాభంతో 80, 529 వద్ద బుధవారం ఉదయం మొదలైన సెన్సెక్స్ లాభాల జోరును కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు లాభపడి 80, 701 వద్ద గరిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 390 పాయింట్ల లాభంతో 80, 645 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. దాదాపు 100 పాయింట్ల లాభంతో రోజును ప్రారంభించింది. ప్రస్తుతం 119 పాయింట్ల లాభంతో 24, 396 వద్ద కొనసాగుతోంది.

సెన్సెక్స్‌లో టాటా ఎలాక్సీ, కేపీఐటీ టెక్నాలజీస్, మనప్పురం ఫైనాన్స్, సీఈఎస్‌సీ షేర్లు లాభాలు అందుకుంటున్నాయి. సీజీ కన్స్యూమర్, మెట్రోపోలిస్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, పీబీ ఫిన్‌టెక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ ప్రస్తుతం 355 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 513 పాయింట్ల లాభాంలో ఉంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 84.75గా ఉంది.

## అత్యాధునిక బ్యాటరీల తయారీ.. వాహనాల విద్యుద్ధీకరణపై ఐఐటీలతో హ్యుండాయ్ పార్ట్‌నర్ షిప్..





**న్యూఢిల్లీ-నవభూమి:** పర్యావరణ పరిరక్షణ, పెట్రోల్ లేదా డీజిల్ స్థానే వాహనాలు నడిచేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులపైనే అందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఎలక్ట్రిక్, సీఎన్జీతోపాటు హైబ్రీడ్ మోడల్ వాహనాల తయారీకి ఆటోమొబైల్ సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ కార్లలో వాడే బ్యాటరీలు, వాహనాల విద్యుద్ధీకరణ రంగాల్లో సహకారాత్మక పరిశోధనా వ్యవస్థ రూపకల్పన కోసం దేశంలోని మూడు ఐఐటీలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ తెలిపింది. ఇందుకోసం వచ్చే ఐదేండ్లలో 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నది.బహుళ సెగ్మెంట్ల మొబిలిటీ వాహనాలు తయారు చేస్తున్న హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ఈ మేరకు ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్ సంస్థలతో ఈ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. 2025-2029 మధ్య 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్నది హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సంకల్పం. ఈ సహకార భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఢిల్లీ ఐఐటీలో 'హ్యుండాయ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (హెచ్‌ఓఈ)' ఏర్పాటు చేస్తుంది. హ్యుండాయ్ మోటార్ గ్రూప్ నుంచి 'హెచ్‌ఓఈ' స్పాన్సర్ షిప్ లు తీసుకొస్తుంది. భారత్ మార్కెట్‌కనుగుణంగా తయారు చేసే వాహనాల్లో అత్యాధునిక బ్యాటరీలు, విద్యుద్ధీకరణ వ్యవస్థల రూపకల్పనే 'హెచ్‌ఓఈ' ప్రధాన లక్ష్యంగా ఉంది.హ్యుండాయ్ భారత్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో కూడిన నెట్ వర్క్ ఏర్పాటు చేస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా దక్షిణ కొరియా, భారత్ మధ్య బ్యాటరీల తయారీకి సాంకేతికతతోపాటు నిపుణుల బదిలీకి చర్యలు తీసుకుంటుందని హ్యుండాయ్ ఆర్ అండ్ డీ ప్లానింగ్, కోఆర్డినేషన్ సెంటర్ హెడ్ నక్సప్ సంగ్ తెలిపారు. ఈ భాగస్వామ్యాలతో భారత్‌లో తన వ్యాపార లావాదేవీలను విస్తరించాలని హ్యుండాయ్ మోటార్ గ్రూప్ భావిస్తున్నది. మొబిలిటీ, స్టీల్, నిర్మాణ రంగం, లాజిస్టిక్, ఫైనాన్స్, ఐటీ, సర్వీస్ రంగాల్లో హ్యుండాయ్

## ఫోన్ పే నుంచి డెంగ్యూ, మలేరియా బీమా

**హైదరాబాద్ -నవభూమి:** ఫోన్ పే నుంచి డెంగ్యూ, మలేరియా బీమా అందుబాటులోకి వచ్చింది. ఏడాదికి కేవలం రూ.59 ప్రీమియంతోనే దీన్ని ప్రవేశపెట్టినట్టు ఫోన్ పే ప్రకటించింది. దోమలు, ఇతర క్రిమి కీటకాల (పరాన్నభుక్కుల) ద్వారా వ్యాపించే రోగాలకు తీసుకునే చికిత్సకు ఇది రూ.లక్ష వరకు ఏడాది పొడవునా బీమా రక్షణ కల్పిస్తుంది. అంటే బీమా కవరేజీ రుతుపవనాల కాలానికి మాత్రమే పరిమితం కాదు. ఫోన్ పే కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ ప్లాన్ ఆస్పత్రి ఖర్చులు, డయాగ్నోస్టిక్ ఖర్చులు, ఐసీయూ చికిత్స వంటి అన్నింటికీ కవరేజీ కల్పిస్తుంది. ఫోన్ పే యాప్ ద్వారా ఈ పాలసీని కొనుగోలు చేయవచ్చు. పూర్తిగా డిజిటల్ విధానంలోనే క్లెయిమ్ సెటిల్మెంట్ ఉంటుంది. కార్పొరేట్ ఆరోగ్య బీమా కలిగిన వారు కూడా దీన్ని కొనుగోలు చేయవచ్చునని ఫోన్ పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సీఈఓ విశాల్ గుప్తా అన్నారు.

## ఆడి కార్లు మరింత ప్రియం




**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది జనవరి 1 నుంచి తమ కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు జర్మనీ లగ్జరీ కార్ల దిగ్గజం ఆడి సోమవారం ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం, రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ధరలు పెంచక తప్పట్లేదని కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం ఆడి భారత మార్కెట్లో ఏ4, ఏ6, క్యూ3, క్యూ5, క్యూ7 సహా పలు మోడళ్లను విక్రయిస్తోంది. కాగా వచ్చే జనవరి నుంచి కార్ల ధరలు పెంచుతున్నట్లు జర్మనీకి చెందిన బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ ఇప్పటికే ప్రకటించాయి.

## జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కార్



**న్యూఢిల్లీ-నవభూమి:** జేఎసడబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కూడా లగ్జరీ కార్ల విభాగంలోకి ప్రవేశించబోతోంది. సైబర్‌స్టర్ పేరుతో ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారును వచ్చే ఏడాది జనవరిలో మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు సంస్థ తెలిపింది. దీని ధర రూ.65-70 లక్షల స్థాయిలో ఉండే అవకాశం ఉంది. అలాగే, లగ్జరీ కార్ల విక్రయాల కోసం ఎంజీ సెలెక్ట్ పేరుతో కొత్త రిటైల్ చానల్‌ను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపింది. వచ్చే రెండేళ్లలో కంపెనీ 4 లగ్జరీ మోడళ్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది.

## మరింత పెరగనున్న సిగరెట్లు, పొగాకు ధరలు!



**న్యూఢిల్లీ-నవభూమి:** సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులతోపాటు శీతలపానియాల ధరల మరింత పెరగబోతున్నాయి. జీఎస్టీ పన్నురేటు హేతుబద్ధీకరణలో భాగంగా ప్రస్తుతం వీటిపై విధిస్తున్న 28 శాతం జీఎస్టీని 35 శాతానికి పెంచాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ అధ్యక్షతన సోమవారం జీవోఎం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. జీవోఎం నిర్ణయానికి అనుగుణంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ ఈ నెల 21న సమావేశమైన తుది నిర్ణయం తీసుకోనున్నది.

వీటితోపాటు దుస్తులపై పన్నును సవరించింది. రూ.1,500 లోపు రెడీమేడ్ గార్మెంట్‌లపై 5 శాతం పన్ను విధించనుండగా, అలాగే రూ.1,500 నుంచి రూ.10 వేల లోపు రెడీమేడ్ గార్మెంట్‌లపై 18 శాతం, రూ.10 వేలకు పైబడి గార్మెంట్‌లపై 28 శాతం విధించాలని జీవోఎం సూచించింది. కొత్తగా 148 ఉత్పత్తులపై పన్ను విధించాలని జీవోఎం సూచించగా, దీనిపై జీఎస్టీ నిర్ణయం తీసుకోనున్నది.

**కొత్తగా 35 శాతం**

ప్రస్తుతం జీఎస్టీ పన్నుల్లో నాలుగు స్లాబ్‌లు ఉండగా, కొత్తగా 35 శాతం రేటును కూడా చేర్చాలని జీవోఎం సూచించింది. కొత్త స్లాబ్‌లో పొగాకు, ఇందకు సంబంధించిన ఉత్పత్తులతోపాటు శీతలపానియాలు చేర్చాలని పేర్కొంది. ప్రస్తుతం 5, 12, 18,28 శాతం రేట్లలో పన్నులు విధిస్తున్నది. లగ్జరీ ఉత్పత్తులైన కార్లు, వాషింగ్ మెషిన్లు, పొగాకు ఉత్పత్తులు 28 శాతం స్లాబ్‌లో ఉన్నాయి.

## ఆయిల్ కంపెనీలకు ఊరట

**న్యూఢిల్లీ-నవభూమి:** చమురు కంపెనీలకు పెద్ద ఊరట లభించింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఈ కంపెనీల అసాధారణ లాభాలపై విధిస్తున్న విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. దీనికి సంబంధించిన బిల్లును కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురు, దేశం నుంచి ఎగుమతి చేసే విమాన ఇంధనం (ఏటీఎఫ్), పెట్రోల్, డీజిల్‌పై గత 30 నెలలుగా ప్రభుత్వం స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ (ఎస్ఏఈడీ) పేరుతో ఈ ట్యాక్స్ విధిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు దిగి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ప్రైవేట్ రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ బాగా లబ్ధి పొందనున్నాయి. దీంతో పాటు పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ (ఆర్ఐసీ) పేరుతో విధిస్తున్న సెస్‌ను కూడా ప్రభుత్వం రద్దు చేసింది.

## స్కోడా కైలాక్ బుకింగ్స్ షురూ





**న్యూఢిల్లీ-నవభూమి:** చెక్ రిపబ్లిక్ ఆటోమొబైల్ కంపెనీ స్కోడా తన తొలి సబ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ మోడల్ కైలాక్ బుకింగ్స్‌ను సోమవారం నుంచి ప్రారంభించింది. కారు డెలివరీ వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ప్రారంభం కానుంది. మొత్తం ఏడు రంగులు, ఏడు వేరియంట్లలో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.7.89 లక్షలు కాగా.. గరిష్ఠ రేటు రూ.14.4 లక్షలుగా ఉంది. మారుతి బ్రెజ్జా, హ్యుండయ్ వెన్యూ, మహీంద్రా ఎక్స్‌యూవీ 300, టాటా నెగ్జాన్, కియా సోనెట్‌కు పోటీగా స్కోడా ఈ కారును అందుబాటులోకి తెస్తోంది.

## ఆరంభ నష్టాల్లోంచి లాభాల్లోకి..

**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం ట్రేడింగ్‌లో ఆరంభ నష్టాల నుంచి తేరుకుని లాభాల్లో పయనించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలు ఇందుకు దోహదపడ్డాయి. సెప్టెంబరు త్రైమాసికానికి జీడీపీ రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయిన నేపథ్యంలో స్వల్ప నష్టాలతో ట్రేడింగ్ ఆరంభించిన సెన్సెక్స్.. ఒక దశలో దాదాపు 500 పాయింట్ల వరకు కోల్పోయి 79,308.95 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి లాభాల్లోకి మళ్లిన సూచీ ఒక దశలో 535 పాయింట్ల వృద్ధితో 80,337.82 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని రికార్డు చేసింది. రోజంతా 1,030 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్.. చివరికి 445.29 పాయింట్ల లాభంతో 80,248.08 వద్ద స్థిరపడింది. 80,000 స్థాయిని మళ్లీ నిలబెట్టుకోగలిగింది. నిఫ్టీ విషయానికొస్తే, 144.95 పాయింట్ల లాభంతో 24,276.05 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 21 రాణించాయి.

# రూపాయి గింగిరాలు.. మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనం



**ముంబై-నవభూమి:** ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి గింగిరాలు తిరుగుతున్నది. డాలర్ ముందు ఏమాత్రం నిలువలేక భారతీయ కరెన్సీ అంతకంతకూ చతికిలపడిపోతున్నది మరి. సోమవారం మరో 12 పైసలు క్షీణించి మునుపెన్నడూ లేనివిధంగా 84.72 వద్దకు పతనమైంది. అంతర్జాతీయంగా అమెరికా కరెన్సీ డాలర్‌కు డిమాండ్ పెరిగి బలపడటం, దేశీయంగా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న సంకేతాలు జీడీపీ గణాంకాలతో రావడం దెబ్బతీసింది. నిజానికి ఉదయం ఆరంభంలో రూపాయి పెరుగుతున్నట్టు కనిపించినా.. ఆఖరుకు నిరాశే మిగిలింది.

**ట్రంప్ సెగ..**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. ఇక బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) దేశాల కరెన్సీలూ తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయని చెప్తున్నారు. బ్రిక్ సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం.

**4 రోజుల్లో..**

వరుసగా గత 4 రోజుల్లో జరిగిన ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఏకంగా 43 పైసలు కోల్పోవడం గమనార్హం. శుక్రవారం 13 పైసలు పడిపోగా, అంతకుముందు రెండు రోజులు 7 పైసలు, 11 పైసలు చొప్పున నష్టపోయింది. దేశీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దాదాపు గత రెండు నెలల్లో దేశంలోని ఫారెక్స్ నిల్వలు సుమారు 50 బిలియన్ డాలర్ల మేర హరించుకుపోయాయి.

**ప్రమాద ఘంటికలు**

ఓవైపు దేశ జీడీపీ పతనం.. మరోవైపు రూపాయి విలువ క్షీణత.. ఇంకోవైపు పెట్టుబడుల ఉపసంహరణలు.. కలిసి ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. నానాటికీ పడిపోతున్న రూపాయి విలువ.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నది. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే కీలక రంగాల్లో వృద్ధి పడిపోవడం ఖాయం.

## రూ.79 వేలకు బంగారం.. వెండి మెరుపులు ఇలా..!




**ముంబై-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా రెండో రోజు తులం బంగారం (24 క్యారట్లు) ధర తగ్గింది. మంగళవారం తులం బంగారం ధర రూ.200 తగ్గి రూ.79 వేలకు చేరుకున్నది. సోమవారం 99.9 శాతం బంగారం తులం ధర రూ.79,200 వద్ద నిలిచింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 పతనమై రూ.78,600లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర మంగళవారం రూ.2,400 వృద్ధి చెంది రూ.92,400 వద్ద స్థిర పడింది. ఇండస్ట్రీయల్ మార్కెట్ నుంచి గిరాకీ రావడంతో వెండికి డిమాండ్ పెరిగిందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం ఫిబ్రవరి డెలివరీ ధర రూ.146 వృద్ధితో రూ.76,833 పలికింది. కిలో వెండి ధర రూ.1,251 పెరిగి రూ.92,061 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారం ధర 7.40 డాలర్లు పుంజుకుని 2,665.90 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 1.93 శాతం పెరిగి 31.46 డాలర్లకు చేరుకుంది. ద్రవ్యోల్బణం తగ్గడంతోపాటు అమెరికాలో లేబర్ మార్కెట్ స్థిరంగా కొనసాగుతుండటంతో డిసెంబర్‌లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయని యూఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ క్రిస్టోఫర్ వాలర్ తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్
బుధవారం
04 । డిసెంబర్ । 2024



## ఢిల్లీకి రావడం ఇష్టం ఉండదు.. ఎందుకో చెప్పిన గడ్కరి

**న్యూఢిల్లీ-నవభూమి:** మనసులో ఏదీ దాచుకోకుండా మాట్లాడటం, వాతావరణాన్ని అహ్లాద పరుస్తూ మాట్లాడటంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కి పేరుంది. తాజాగా ఆయన ఢిల్లీలోని వాతావరణ కాలుష్యంపై సూటిగా స్పందించారు. దేశ రాజధాని నగరంలో నివసించడం తనకు ఇష్టం ఉండదని, కాలుష్యం ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతుంటుందని చెప్పారు. మంగళవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ విషయం చెప్పారు. "నాకు ఇక్కడ నివసించడం ఇష్టం ఉండదు. ఇక్కడి కాలుష్యం వల్ల నాకు ఇన్‌ఫెక్షన్ సోకుతోంది. ప్రతిసారి ఢిల్లీ రావాల్సి వచ్చినప్పుడు కాలుష్య తీవ్రత కారణంగా వెళ్లాలా వద్దా అనేది ఆలోచిస్తుంటాను" అని గడ్కరి చెప్పారు. కాలుష్యం తగ్గాలంటే శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడమే ఉత్తమమైన మార్గమని ఆయన సూచించారు.



## ఘోరం.. కొండచరియలు విరిగిపడి ఒకే కుటుంబం మృతి




**చెన్నై-నవభూమి:** తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైలో హృదయ విదారకర ఘటన చోటు చేసుకుంది. ఫెంగల్ తుపాను కారణంగా సోమవారం మధ్యాహ్నం ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతిచెందారు. దీంతో తిరువణ్ణామలైలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగంలోకి దిగిన రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టాయి. అయితే తిరువణ్ణామలైలో కొండచరియలు విరిగిపడడం ఇది రెండోసారి. ఆదివారం కొండచరియలు విరిగి ఇళ్లపై పడడంతో దాదాపు 30 మంది చిక్కుకుపోయారు. దీంతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు వారిని రక్షించే ప్రయత్నం చేశారు.

ఫెంగల్ తుపాను తమిళనాడు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తోంది. తుపాను తీరం దాటినప్పటి నుంచీ తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానల కారణంగా రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు అవుతోంది. ముఖ్యంగా తిరువణ్ణామలై, విల్లుపురం, పుదుచ్చేరి వరదలతో భారీగా నష్టపోతున్నాయి. ఇళ్లు, రోడ్లు పూర్తిగా జలమయం అయ్యాయి. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. వరదలు ధాటికి వంతెనలన్నీ పూర్తిగా కొట్టుకుపోయాయి. వరదనీరు ఇళ్లలోకి చేరి ప్రజలు నానావస్థలు పడుతున్నారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రైలు మార్గాలు సైతం దెబ్బతిన్నాయి. మరోవైపు చెన్నైలోని విమానాశ్రయంలోకి వరదనీరు వచ్చి చేరింది. దీంతో పలు విమాన సర్వీసులను ఆయా సంస్థలు రద్దు చేశాయి.పశ్చిమ తమిళనాడులోని కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లోనూ రికార్డుస్థాయిలో వరదలు ముంచెత్తాయి. గడచిన 24 గంటల్లో కృష్ణగిరిలోని ఉత్తంగరైలో 50 సెంటీమీటర్లు, విల్లుపురంలో 42 సెంటీమీటర్లు, ధర్మపురిలోని హరూర్‌లో 33 సెంటీమీటర్లు, కడలూరు, తిరువణ్ణామలైలో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణగిరి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటిలో చిక్కుకుపోయాయి. ఆ క్రమంలో కృష్ణగిరిలోని ఉత్తాన్‌గిరి బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో పలు బస్సులు, చిన్న కారులు వరద నీటిలో కొట్టుకుపోయాయి. అందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

తుపాను కారణంగా తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సీనియర్ అధికారి వెల్లడించారు. అలాగే ఉత్తర కేరళ, దక్షిణ కర్ణాటకకు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. డిసెంబరు 3 నాటికి ఉత్తర కేరళ, కర్ణాటక మీదుగా అరేబియా సముద్రానికి ఫెంగల్ తుపాను వెళ్లే క్రమంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది.

# రోగాన్ని కనిపెట్టారు సరే.. చికిత్స చేసేదెవరు



**న్యూఢిల్లీ-నవభూమి:** సార్వత్రిక ఎన్నికల్లో వంద లోక్‌సభ స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదా సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో చెప్పుకోదగ్గస్థాయిలో సత్తా చాటలేకపోయింది. జమ్మూకశ్మీర్, జార?ండ్‌లో ఇండియా కూటమి విజయం సాధించినప్పటికీ ఆ రెండు చోట్ల రెండు ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండగా.. కాంగ్రెస్ మైనర్ పార్ట్‌నర్‌గా మాత్రమే ఉంది. ఇక హర్యానా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో తప్పకుండా గెలుస్తామనుకున్న కాంగ్రెస్ కూటమికి భంగపాటు తప్పలేదు. మహారాష్ట్రలో ఇండియా కూటమిలోని ఏ భాగస్వామ్య పక్షానికి ప్రతిపక్ష హోదాకు అవసరమైన సీట్లు దక్కలేదు. దీంతో పార్టీలో అసలు ఏం జరుగుతుందో ఎవరికి అర్థంకాని పరిస్థితి నెలకొంది. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల సమావేశమైంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎట్టకేలకు పార్టీకి పట్టిన అసలు రోగాన్ని కనుకొన్నారు. వర్గపోరు కాంగ్రెస్‌లో అతిపెద్ద బలహీనతగా ఖర్గే పేర్కొన్నారు. వర్గపోరు కారణంగా పార్టీ తీవ్రంగా నష్టపోతుందని, సొంతపార్టీ నేతలే కుమ్ములాటలకు దిగుతుంటే బీజేపీ వంటి పార్టీతో ఎలా పోరాడటామంటూ సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సమైక్యంగా ఉంటేనే బలంగా ఉంటాం అనే నినాదాన్ని అమలు చేయాలని ఖర్గే ప్రతిపాదించినప్పటికీ.. పార్టీలో నేతల మధ్య విబేధాలను పక్కనపెట్టి.. అందరినీ ఏకతాటిపైకి ఖర్గే తీసుకురాగలరా అనే ప్రశ్న తలెత్తుతోంది.

**ఖర్గే కొత్త ఫార్ములా**

హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై సమీక్షించుకునేందుకు ఇటీవల జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో మల్లికార్జున్ ఖర్గే పార్టీ బలహీనతలను బయటపెట్టారు. ప్రస్తుత సమస్యల నుంచి బయటపడాలంటే నాయకులంతా ఐక్యంగా ఉండాలని, ఐక్యంగాఉంటే సురక్షితంగా ఉంటామనే నినాదాన్ని ఖర్గే ఇచ్చారు. ఇప్పటికే మహారాష్ట్రలో విడిపోతే చెడిపోతాం అనే నినాదంతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. మెజార్టీ వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో కొంచెంలో కొంచెం బీజేపీ సక్సెస్ కావడంతోనే ఏకపక్ష ఫలితాలు వచ్చాయనే చర్చ జోరుగా సాగింది. ఈ తరుణంలో సమైక్యంగా ఉంటే బలంగా ఉంటామంటూ ఖర్గే ఇచ్చిన నినాదాన్ని హస్తం పార్టీ నేతలు ఎంతవరకు ఫాలో అవుతారనేది వేచి చూడాలి.

**ఓటమిపై సమీక్ష**

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పార్టీ కనిపించిందని, బీజేపీ ఒంటరిగా అధికారానికి అవసరమైన మెజార్టీ సాధించకుండా అడ్డుకోగలిగామని.. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఆశలన్నీ అడియాసలయ్యాయని మల్లికార్జున్ ఖర్గే సమావేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాల నుంచి నేర్చుకున్న గుణపాఠాలను గుర్తుచేసుకుంటూ సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో అన్ని బలహీనతలు, లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖర్గే దిశానిర్దేశం చేశారు. పరస్పరం ఐక్యత లేకపోవటం, సొంతపార్టీ నేతల మధ్య పరస్పరం వ్యతిరేక ప్రకటనలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అసలు కారణమని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లేకపోవడమే తమ ఓటములకు కారణమని చెప్పిన ఖర్గే.. ఆ రోగానికి ఎంతవరకు చికిత్స చేయగలరో చూడాలి మరి.

### బంగ్లాలో ఉచకోతల సూత్రధారి యూనుస్..

## నిప్పులు చెరిగిన షేక్ హసీనా



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, ముఖ్యం గా హిందువులపై లక్షిత హింసా కాండను పదవీచ్యుతురాలైన బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా ఖండించారు. ఈ హింసాకాండ వెనుక తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనుస్ ప్రధాన సూత్రధారి అని ఆరోపణలు గుప్పించారు. న్యూయార్క్‌లో జరిగిన అవామీ లీగ్ కార్యక్రమంలో వర్చువల్ తరహాలో షేక్ హసీనా పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింసాకాండతో గత ఆగస్టు 5న షేక్ హసీనా దేశం విడిచిపెట్టారు. బంగ్లాదేశ్‌లో అప్రతిహతంగా హిందువులు, మైనారిటీలపై జరుగుతున్న సామూహిక హత్యల వెనుక యూనుస్ ఉన్నారని, స్టూడెంట్ కోఆర్డినేటర్లతో కలిసి ఆ దాడులకు ఆయన ప్లాన్ చేశారని షేక్ హసీనా చెప్పారు. హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో బంగ్లాదేశ్‌లో అశాంతి నెలకొన్న నేపథ్యంలో షేక్ హసీనా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

బంగ్లాదేశ్‌లో హత్యాకాండలు కొనసాగితే తాత్కాలిక ప్రభుత్వం ఎంతో కాలం మనుగడ సాధించదని ఖలేదా జియా కుమారుడు తారిఖ్ రహ్మాన్ చేసిన వ్యాఖ్యలను కూడా షేక్ హసీనా తాజాగా ప్రస్తావించారు. ''సామూహిక హత్యాకాండకు నేను బాధ్యులని ఆరోపించారు. నిజానికి సామూహిక హత్యాకాండలను యూనుస్ ప్రోత్సహిస్తున్నారనేది వాస్తవం. స్టూడెంట్ కోఆర్డినేటర్లతో కలిసి వ్యూహం ప్రకారం సామూహిక హత్యలకు ఆయన పాల్పడుతున్నారు. వాళ్లే ఈ ఊచకోతల ప్రధాన సూత్రధారులు" అని అన్నారు.

నేను బంగ్లాను వీడకుంటే..

తాను ఎందుకు దేశం విడిచిపెట్టాల్సి వచ్చిందో షేక్ హసీనా పునరుద్ఘాటిస్తూ, తాను దేశం విడిచిపెట్టకుండా ఉంటే దారుణమైన ఊచకోతలు జరిగేవని, వాటిని నివారించేందుకే తాను దేశం విడిచిపెట్టాల్సి వచ్చిందని, తనకు అధికారం లెక్కకాదని చెప్పారు. గణ భవన్ వద్ద భద్రతా సిబ్బంది కాల్పులు జరిపి ఉంటే ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి ఉండేవారన్నారు. అది తనకు ఇష్టం లేకపోయిందని వివరించారు. తన తండ్రి, బంగబంధు ముజిబుర్ రెహ్మాన్‌ను చంపినట్టే సాయుధ మూక బంగభవన్ (ప్రధాన నివాసం)పై విరుచుకుపడి తనను కూడా హత్య చేసేవారని అన్నారు. కేవలం 25 నుంచి 30 నిమిషాల్లో తాను ఆ ప్రదేశాన్ని ఖాళీ చేశానని, ఎవరిపైనా కాల్పులు జరపవద్దని తన భద్రతా సిబ్బందికి చెప్పానని తెలిపారు.

## అప్పటిలోపు వారిని విడుదల చేయకపోతే.. హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హమాస్‌కు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని అల్టిమేటం జారీ చేశారు.లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈలోపు బందీలను విడుదల చేయాలని తేల్చి చెప్పారు. లేదంటూ నరకం చూస్తారని, గతంలో ఎన్నడూ చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో వెయ్యిమందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాడి అనంతరం దాదాపు 200 మందికిపైగా ప్రజలను హమాస్ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. ఆ తర్వాత తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా కొందరిని విడుదల చేసింది. బంధీల్లో కొందరు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 51 మంది సజీవంగా ఉన్నారు.బందీలకు సంబంధించిన వీడియో హమాస్ మిలిటరీ విభాగం ఇటీవలే విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో అమెరికా ఇజ్రాయెల్ జాతీయుడైన 20 ఏళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడుతూ.. మమ్మల్ని హమాస్ చెర నుంచి త్వరగా విడిపించండి అంటూ వేడుకుంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ వీడియోపై ట్రంప్ పై విధంగా స్పందించారు.

## ఇండియన్ ఫ్యామిలీతో అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. పిక్ వైరల్



**అమెరికా-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్లు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. కాగా తెలుగింటికి చెందిన అల్లుడు జేడీ వాన్స్ అమెరికాకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ నేపథ్యంలో కాబోయే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇండియన్ ఫ్యామిలీతో ఉన్న ఓ గ్రూప్ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన భార్య తరఫు బంధువులతో, భుజాలపై కొడుకును కూర్చో బెట్టుకుని వాన్స్ నిలబడ్డారు. గతవారం అమెరికాలో థ్యాంక్స్ గివింగ్ డే సందర్భంగా ఈ ఫొటో దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పిక్ విశేషంగా ఆకట్టుకుంటోంది.కాగా, జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాకు చెందిన వారు కావడం విశేషం. ఉషా చిలుకూరి తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి దంపతులు 1980లో అమెరికాకు వలస వెళ్లారు. వీరి ముగ్గురు సంతానంలో ఉషా ఒకరు. జేడీ వాన్స్ ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా, అమెరికా ఉపాధ్య అభ్యర్థిగా ట్రంప్ ఎంపిక చేసుకుని ఎన్నికల్లో పోటీ చేశారు.చదువుకునే రోజుల్లోనే స్కూల్‌లో ఉషాకు పరిచయమైన వాన్స్ ఒకరినొకరు ప్రేమించుకుని 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం కెంటకీలో వివాహం చేసుకున్నారు. ఉషా యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ, కేంబ్రిడ్జి వర్సిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు.

## రాష్ట్రమంతటా 'ఫెంగల్' బీభత్సం..



**బెంగళూరు:-నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా ఫెంగల్ తుఫాను ప్రభావం తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రమంతటా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ప్రధానంగా తీరప్రాంత జిల్లాలు ఉత్తర కన్నడ, దక్షిణకన్నడ, ఉడుపి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రెండు రోజులు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పశ్చిమ కనుమలకు అనుబంధమైన మలెనాడు, శివమొగ్గ, చిక్కమగళూరు, కొడగుజిల్లాల్లోనూ విస్తారంగా వానలు కురుస్తున్నాయి.ఈ వార్తను కూడా చదవండి: %ఱతీబజూ్ఞఱ%: ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీలో 'అన్యమత' కలకలం

మైసూరు, మండ్య, రామనగర, కోలారు, చిక్కబళ్ళాపుర జిల్లాల్లో భారీ వర్షం కారణంగా సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఉత్తర కర్ణాటక ప్రాంతాల్లోనూ వర్షం అలజడి సృష్టిస్తోంది. బెంగళూరులో ఆదివారం రాత్రి ప్రారంభమైన వర్షం సోమవారం రోజంతా కొనసాగింది. నగర ప్రజలు సంచరించేందుకు ఇబ్బంది పడ్డారు. వారాంతం ముగిసి ఆఫీసులు, ఐటీబీటీ కంపెనీలకు వెళ్లేందుకు ఉద్యోగులు తంటాలు పడ్డారు. కొన్ని కంపెనీల ఉద్యోగులు వర్క్‌ఫ్రం హోంతో సరిపెట్టుకున్నారు.

వాతావరణ పరిశోధనశాఖ అభిప్రాయం మేరకు మంగళవారం కూడా ఇదే తరహాలో వర్షం ప్రభావం ఉంటుందని తెలిపారు. బెంగళూరు, ఉడుపి, చిక్కమగళూరు, చిక్కబళ్ళాపుర జిల్లాల్లో మరింత ఎక్కువ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. మొత్తంగా రాష్ట్రమంతటా వర్షం ప్రభావం కొనసాగింది. కాగా వరుస వర్షం ప్రభావం కారణంగా పాత మట్టి భవనాల గోడలు దెబ్బతిని కూలాయి. బీబీఎంపీ పరిధిలో పలు చోట్ల చెట్లు, చెట్ల కొమ్మలు కూలడంతో ట్రాఫిక్‌కు అంతరాయం నెలకొంది.


ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగి కార్యాచరణ నియంత్రణా చర్యలు కొనసాగించాయి. చామరాజపేట నియోజకవర్గంలో ఓ ఇల్లు కూలింది. ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులను స్థానికులు హుటాహుటిన రక్షించారు. కాగా సముద్రంలో చేపలవేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. గంటకు 35-55 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని వాతావరణ పరిశోధనశాఖ ప్రకటించింది.

## 53 లక్షల కోట్ల ఆయుధాల అమ్మకం.. వ్యాపారుల పంట పండించిన ఉక్రెయిన్, గాజా యుద్ధాలు!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆసియా ఖండంలో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్, గాజాలో యుద్ధాలు ఆయుధ వ్యాపారుల పంట పండించాయి. ఈ సాయుధ ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియా, రష్యాలోని ఆయుధ ఉత్పత్తిదారులు భారీగా లాభాలు ఆర్జించారని ఓ నివేదిక పేర్కొంది. గత ఏడాది ప్రపంచంలోని 100 భారీ ఆయుధ కంపెనీలు సుమారు రూ.53 లక్షల కోట్ల (632 బిలియన్లు) విలువైన ఆయుధాలను విక్రయించాయని స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రీ) వెల్లడించింది. రెండేండ్ల క్రితం (2022) ఒక్కసారిగా డిమాండ్ పెరిగినప్పటికీ దానిని అందుకోవడంలో ఆయుధ కంపెనీలు విఫలమవడంతో వాటి ఆదాయం తగ్గిందని, అయితే గత ఏడాది ఉత్పత్తిని పెంచడం ద్వారా లాభాలు అందుకున్నాయని ఆ నివేదిక వివరించింది.ఈ వంద భారీ ఆయుధ కంపెనీల చరిత్రలోనే మొదటిసారిగా అవి గత ఏడాది రూ.8,470 కోట్ల మేరకు అధిక అమ్మకాలు చేశాయని ఆ నివేదిక తెలిపింది. ఈ ఏడాదితోపాటు వచ్చే ఏడాది కూడా డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నదని భావిస్తున్న ఆయుధ కంపెనీలు సిబ్బందిని భర్తీ చేసుకొనే ప్రక్రియను మరింత వేగవంతం చేశాయని సిప్రీ సంస్థకు చెందిన పరిశోధకుడు లారెన్జో స్కరాజాటో తెలిపారు. గాజా, ఉక్రెయిన్ యుద్ధ అవసరాలను తీర్చడంలో చిన్న ఆయుధ కంపెనీలు ప్రభావవంతంగా పనిచేశాయని పేర్కొన్నారు.

## భూమి కంటే చంద్రుడే 'స్పీడ్'



**అమెరికా-నవభూమి:** భూమితో పోల్చినప్పుడు చంద్రుడిపై సమయం వేగంగా గడుస్తున్నదని అమెరికా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీ భౌతిక శాస్త్రవేత్తలు బిజునాథ్ పట్ల, నీల్ అశ్బీ చంద్రుడిపై సమయాన్ని గుర్తించేందుకు ఒక అధ్యయనం జరిపారు. ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాధారణ సాపేక్ష సిద్ధాంతం ఆధారంగా జరిగిన ఈ స్టడీ వివరాలు 'ఆస్ట్రోనామికల్ జర్నల్'లో ప్రచురితమయ్యాయి. సాధారణ సాపేక్ష సిద్ధాంతం ప్రకారం ప్రామాణిక గడియారం రేటు దాని స్థానంలో ఉన్న గురుత్వాకర్షణ, సాపేక్ష చలనం ద్వారా ప్రభావితమవుతుంది. ఈ లెక్కన భూమి కంటే చంద్రుడి గురుత్వాకర్షణ శక్తి తక్కువగా ఉన్నందున చంద్రుడిపై కాలం వేగంగా గడుస్తున్నదని వీరు తేల్చారు. భూమితో పోలిస్తే చంద్రుడిపై రోజుకు 56 మైక్రో సెకన్లు వేగంగా గడియారం నడుస్తున్నట్టు పేర్కొన్నారు. తమ అధ్యయనం కోఆర్డినేటెడ్ లూనార్ టైమ్‌ను ఏర్పాటు చేసేందుకు వీలు కల్పిస్తుందన్నారు. 56 మైక్రో సెకన్లు చిన్న విషయమైనా, చంద్రుడిపైకి ప్రయోగాలు జరిపేందుకు కీలకమైన నావిగేషన్ విషయంలో చాలా ముఖ్యమైనదని చెప్పారు.

## ఒక్క రెజ్యూమ్ ఆ కుక్ జీవితాన్నే మార్చేసింది..!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఉర్వి అనే మహిళ చేసిన ఎక్స్‌పెరిమెంట్‌కు నెట్టింటా ఓ వ్యక్తి దేశానికి బెంగళూరు ఓ పిల్లర్ అనే చెప్పాలి. దేశాభివృద్ధిలో కానీ.. సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యతలకు కానీ.. బెంగళూరు కేరాఫ్‌గా నిలుస్తోంది. అందుకే నిత్యం అక్కడికి వలసలు సైతం పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అక్కడికి చేరుకుంటున్నారు. అంతేకాదు.. ఇక్కడి నగర వాసులు టెక్నాలజీ వినియోగంలోనూ చాలా ముందుంటారు. ఎన్నో స్టార్టప్‌లు ఇక్కడే ప్రాణం పోసుకున్నాయి. తాజాగా.. ఓ మహిళ క్రియేటివ్ ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టు ఇప్పుడు నెట్టింటా వైరల్ అయింది. ఉర్వి అనే మహిళ చేసిన ఎక్స్‌పెరిమెంట్‌కు నెట్టింటా ఓ వ్యక్తి నుంచి ఊహించని రిప్లై లభించింది. మస్క్ కు షాక్..రికార్డు కిక్ హెచ్‌ఎస్‌ఆర్ ఏరియాలో సింపుల్ హోమ్‌లీ ఫుడ్ తయారు చేసే కుక్ కోసం సిఫార్లు చేయాలని ఉర్వి ఎక్స్‌లో కోరారు. దయచేసి లీడ్స్ ఉంటే చెప్పాలంటూ అభ్యర్థించారు.

వరుణ్‌పెరూ అనే వ్యక్తి ఆమె క్వశ్చన్‌కు దిమ్మతిరిగే ఆన్సర్ ఇచ్చాడు. దాంతో ఆ ఆన్సర్ కాస్త సోషల్ మీడియా యూజర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. తన వంటమనిషి రీతు సీవీ (బయోడేటా) ని ఉర్వికి షేర్ చేశారు. ఆమెను కుక్ ఉద్యోగం కోసం తీసుకోండని కోరారు. ఇంటి భోజనం తయారీలో ఆమె పని అద్భుతంగా ఉంటుందని, ఆమె కోసం రెజ్యూమ్‌ను కూడా తయారు చేశానని వెల్లడించారు.

రెజ్యూమ్‌తో సహా ఉర్వి పోస్టుకు రిప్లై ఇవ్వడంతో నెటిజన్లు ఆశ్చర్యపోయారు. .కేసీఆర్ మౌనంగా నిష్క్రమించిన రోజు ఆ రెజ్యూమ్‌లో రీతూ నైపుణ్యాలు, వాటి వివరాలను జతచేశారు. రాజ్మా-చావల్, రసం రైస్ చేయడంలో ఆమె నిపుణురాలని పేర్కొన్నారు. వంటగదిని సైతం పరిశుభ్రంగా ఉంచుతుందని తెలిపారు. గ్యాస్, ఇండక్షన్ స్టవ్ ఉపయోగించి వంట చేయడంలో ఆమెకు ఆమె సాటి అని కొనియాడారు. మీరు కోరుకున్నట్లుగా రీతూ సరిగా సరిపోతుందని రిప్లై ఇచ్చాడు.

అయితే.. ఓ వంట మనిషి కోసం సీవీ తయారు చేసి పోస్టు చేయడం నెట్టింటా తెగ వైరల్ అయింది. ఓ కుక్ కోసం ఇలా రెజ్యూమ్ తయారు చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది.



## పుష్ప-2 సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టులో విచారణ.. కీలక వ్యాఖ్యలు చేసిన న్యాయమూర్తి..!

%Pushpa%-2 ఎ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబోలో వస్తున్న మూవీ పుష్ప-2. ఈ నెల 5న విడుదల కానున్నది. ఈ క్రమంలో సినిమా టికెట్ల ధరలను నిర్మాతలు భారీగా పెంచారు. పుష్ప-2 మూవీ సినిమా టికెట్ల ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలవగా.. న్యాయస్థానం విచారణ జరిపింది. బెనిఫిట్ షో పేరుతో ఒక్కో టికెట్‌కు రూ.800 వసూలు చేస్తున్నారన్న పిటిషనర్ కోర్టుకు తెలిపారు. మొదటి 15 రోజులు సైతం అధికంగా ధరలు వసూలు చేస్తున్నారన్నారు. అయితే, భారీ బడ్జెట్ వల్ల టికెట్ ధరలు పెంచాల్సి వచ్చిందన్న నిర్మాత తరఫు లాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వమే ధరల పెంపునకు అనుమతించింది కదా? అని పిటిషనర్‌ను న్యాయమూర్తి ప్రశ్నించారు. టికెట్ల రేట్ల పెంపుతో అభిమానులపై భారం పడుతుందన్న పిటిషనర్ తరఫు న్యాయవాది.. పెంచిన రేట్లను ఛారిటీలకు, సీఎం, పీఎం సహాయ నిధికి వెళ్లట్లేదన్నారు. పెంచిన రేట్లతో నిర్మాత లబ్ధి పొందుతున్నాడని పిటిషనర్ పేర్కొన్నారు. థియేటర్లలో టికెట్ ధరల కంటే తినుబండారాలు అధికంగా విక్రయిస్తున్నారనరి న్యాయమూర్తి పేర్కొన్నారు. పాప్‌కార్న్, నీళ్ల బాటిళ్లనే అధిక ధరలకు విక్రయిస్తున్నారని న్యాయమూర్తి గుర్తు చేశారు. బెనిఫిట్ షో, అభిమాన సంఘాలకేనన్న నిర్మాతల తరఫు న్యాయవాది.. అభిమాన సంఘాలకు రేట్లు పెంచినట్లుగా వాదనలు వినిపించారు.



## శ్రీలీల: చీరలో అప్సరస మెరుపులు



'పుష్ప 2' కిస్సిక్ సాంగ్ తో శ్రీలీల ఊహించని సర్ ప్రైజ్ ఇచ్చిన విషయం తెలిసిందే. సౌత్ ఇండియాలో క్రేజియస్ట్ హీరోయిన్ గా ఉన్న ఈ అమ్మడు ప్రస్తుతం డాన్సింగ్ క్వీన్ అనే ఇమేజ్ తో దూసుకుపోతోంది. కమర్షియల్ హీరోయిన్ గా ఓ వైపు స్టార్ హీరోలతో జతకడుతూ మరో వైపు పాన్ ఇండియా స్టార్స్ తో కూడా ఆడిపాడే అవకాశాలు అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఆ బ్యూటీ 'ధమాకా'లో రవితేజకి జోడీగా నటించి సూపర్ హిట్ అందుకుంది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'గుంటూరు కారం'లో సూపర్ స్టార్ మహేష్ బాబుతో ఆడిపాడింది. ఈ సినిమాలోని కుర్చీ మడతపెట్టి సాంగ్ తో డాన్సింగ్ క్వీన్ అనే ఇమేజ్ తెచ్చేసుకుంది. ఇదిలా ఉంటే డిసెంబర్ 5న రిలీజ్ కాబోతున్న మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ 'పుష్ప 2'లోని కిస్సిక్ సాంగ్ తో ఈ బ్యూటీకి విపరీతమైన క్రేజ్ వచ్చేసింది. ఈ సాంగ్ లో అల్లు అర్జున్ తో కలిసి అదిరిపోయే డాన్స్ మూమెంట్స్ చేసినట్లు తెలుస్తోంది. శ్రీలీల డాన్స్ పెర్ఫార్మెన్స్ ని తెరపై చూడటానికి ఆమె ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ హిట్ అయితే కచ్చితంగా శ్రీలీల క్రేజ్ పెరిగిపోవడం గ్యారెంటీ అనుకుంటున్నారు. ఈ నెలలో శ్రీలీల హీరోయిన్ గా నటించిన 'రాబిన్ హుడ్' మూవీ కూడా రిలీజ్ కి సిద్ధం అవుతోంది. నితిన్ హీరోగా వెంకి కుడుముల దర్శకత్వంలో కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. ఇదిలా ఉంటే శ్రీలీల ఈ మధ్య ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోలని షేర్ చేస్తోంది. తాజాగా ఇన్ స్టాలో ఆమె వైట్ కలర్ చీరలో ఉన్న స్టైలిష్ గ్లామర్ పిక్స్ పోస్ట్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ తెల్లచీరలో శ్రీలీల దివి నుంచి దిగివచ్చిన అప్సరసల ఉందనే కామెంట్స్ వస్తున్నాయి. ఆమె అందానికి ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే అని ప్రశంసిస్తున్నారు.



## బన్నీ తగ్గేదేలే అంటే, చరణ్ మాత్రం తగ్గుతాడా?

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పుష్ప 2: ది రూల్' సినిమా మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. వరల్డ్ వైడ్ గా 12 వేలకు పైగా స్క్రీన్స్ లో ఈ మూవీ రిలీజ్ కానుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ పెద్ద ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో టికెట్ రేట్ల విషయంలో మునుపెన్నడూ లేనంత హైక్ ఇచ్చారు. ట్రెండ్ చూస్తుంటే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ పెడుతుందనిపిస్తోంది. మొదటి రోజే చాలా రికార్డులు బ్రేక్ అవుతాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'పుష్ప 2' సినిమా ఎల్లుండి డిసెంబర్ 5న విడుదల అవుతుండగా.. రేపు డిసెంబర్ 4న స్పెషల్ ప్రీమియర్ షోలు, అర్ధరాత్రి బెనిఫిట్ షోలు వేసుకోడానికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చాయి. నైజాంలో రాత్రి 9.30 గంటలకు ప్రదర్శించబడుతున్న షోలకు రూ. 800 పెంచుకోడానికి పర్మిషన్ ఇచ్చారు. దీంతో ప్రీమియర్స్ కి టికెట్ ధరలు సింగిల్ స్క్రీన్స్ లో రూ. 1100, మల్టీప్లెక్స్ లలో రూ. 1200 ఉంటాయి. ఏపీలో మాత్రం ప్రీమియర్స్ కి రూ. 800 టికెట్ రేటుని నిర్ణయించారు. దీనికి జీఎస్టీ అదనంగా ఉంటుంది. నైజాంలో డిసెంబర్ 5 - 8 వరకు మొదటి నాలుగు రోజులు టికెట్ రేట్లు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచారు. డిసెంబర్ 9 - 16 వరకు సింగిల్ స్క్రీన్‌లో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150.. డిసెంబర్ 17 - 23 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.20, మల్టీప్లెక్స్‌లో రూ.50 పెంచుకోడానికి అనుమతి ఇచ్చారు. ఏపీలో మాత్రం శ్లాబ్ సిస్టమ్ ప్రకారం 5వ తేదీన 6 షోలకు అనుమతినిస్తూనే, లోవర్ క్లాస్ కు రూ.100, అప్పర్ క్లాస్ కు రూ.150, మల్టీప్లెక్సుల్లో రూ. 200 వరకు టికెట్ రేటు పెంచుకోవచ్చని ప్రభుత్వం జీవో జారీ చేసింది. పైన చెప్పుకున్న టికెట్ రేట్ల పెంపుతో డిసెంబర్ 6 - 17 వరకు రోజుకు 5 షోలను ప్రదర్శిస్తారు. మొత్తం మీద 'పుష్ప 2' సినిమాకి తెలంగాణాలో 19 రోజుల పాటు టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతులు వస్తే.. ఆంధ్రప్రదేశ్ లో వరుసగా 13 రోజుల పాటు అదనపు షోలతో ధరలు పెంచుకోవచ్చని చెప్పారు. ఇటీవల కాలంలో ఏ పెద్ద సినిమాకి కూడా రెండు రాష్ట్రాల్లో ఈ రేంజ్ లో రేట్లు పెంచుకోడానికి పర్మిషన్ ఇవ్వలేదు. 'కల్కి 2898 ఏడీ', 'దేవర 1' సినిమాలతో 'పుష్ప 2' మూవీకి ధరలు పెంచుకోడానికి భారీగా వెసులుబాటు కల్పించినట్లైంది. టాలీవుడ్ లో ఎప్పుడూ లేనంత టికెట్ రేట్ల హైక్ తెచ్చుకున్న 'పుష్ప 2'.. ఓపెనింగ్స్ పరంగా రికార్డులు సృష్టించడం ఖాయమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ మ్యూజిక్ డైరెక్టర్ ఏమన్నారంటే.. 'పుష్ప 2: ది రూల్' చిత్రానికి ఈ స్థాయిలో రేట్లు ఉన్నా, ఓ వర్గం ఆడియన్స్ నుంచి వ్యతిరేకత వక్తం అవుతున్నా సరే, టికెట్లు మాత్రం హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ ఏమాత్రం తగ్గడం లేదు. ఇప్పటికే రూ. 85 కోట్లకు పైగా ప్రీ సేల్స్ ద్వారా వచ్చాయి. అధిక ధరలు పెట్టినా ప్రేక్షకాదరణ దక్కుతోంది కనుక, రాబోయే పెద్ద సినిమాల మేకర్స్ అంతా ఇదే రేంజ్ లో టికెట్ రేట్ల పెంపు ఆశించే అవకాశం ఉంది. 'పుష్ప 2' తర్వాత రిలీజ్ అయ్యే పాన్ ఇండియా మూవీ 'గేమ్ ఛేంజర్'. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. నిర్మాత దిల్ రాజు బ్యానర్ లో వస్తోన్న భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ ఇదే. మేకర్స్ తో రెండు ప్రభుత్వాలతో సత్సంభందాలు ఉన్నాయి కాబట్టి.. కచ్చితంగా మంచి హైక్స్ కోసం ప్రయత్నిస్తారని అనుకోవచ్చు. 'గేమ్ ఛేంజర్' సినిమాకి కూడా 'పుష్ప 2' స్థాయిలోనే టికెట్ రేట్ల పెంపుకి అనుమతి అడిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప 2' ఓపెనింగ్స్, అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్, ఫైనల్ బాక్సాఫీస్ కలెక్షన్స్ చూసిన తర్వాత హైక్ ఎంత అడగాలనే దానిపై నిర్మాతలు ఓ నిర్ణయానికి రావొచ్చు. కాకపోతే అన్ని సినిమాలకూ ఈ అధిక టికెట్ ధరలు వర్కౌట్ అవుతాయా? అంటే చెప్పలేం. ఎందుకంటే 'పుష్ప 2'కి సీక్వెల్ క్రేజ్ ఉన్నట్లుగా, మిగతా అన్నిటికీ అలానే ఉంటుందని అనుకోలేం. అయినప్పటికీ వీలైనంత వరకూ ఓపెనింగ్స్ ద్వారానే ఆడియన్స్ నుంచి వసూలు చేయాలని నిర్మాతలు భావిస్తారు కాబట్టి, పెద్ద సినిమాలకు టికెట్ రేట్లు పెంపు అనేది కచ్చితంగా ఉంటుందని చెప్పాలి.

## 30 ఏళ్ల తర్వాత చరణ్ కోసం.. పెద్ద ప్లానింగే..!



గేమ్ ఛేంజర్ రిలీజ్ తర్వాత గ్లోబల్ స్టార్ చరణ్ బుచ్చి బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్ మరోసారి తన మాస్ స్టామినా చూపించాలని చూస్తున్నాడు. చరణ్ 16వ సినిమాగా రాబోతున్న ఈ మూవీ కోసం బుచ్చి బాబు ప్లానింగ్ ఒక రేంజ్‌లో ఉంది. ముఖ్యంగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ రెహమాన్ ని కావాలని తీసుకున్నారట. డైరెక్ట్ గా తెలుగు సినిమాకు రెహమాన్ మ్యూజిక్ అందించడం చాలా అరుదు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ రెహమాన్ ఎందుకో తెలుగు సినిమాల మీద అంతగా ఆసక్తి చూపించరు. కెరీర్ స్టార్టింగ్ లో తెలుగులో 2, 3 సినిమాలు చేసిన రెహమాన్ మళ్లీ ఇన్నాళ్లకు స్ట్రైట్ తెలుగు సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. అంతేకాదు తెలుగు దర్శకులతో రెహమాన్ పనిచేసి చాలా ఏళ్లు అవుతుంది. అప్పుడెప్పుడే బి.గోపాల్ తో గ్యాంగ్ మాస్టర్ సినిమాకు చివరగా పనిచేశారు రెహమాన్. ఐతే మధ్యలో తెలుగు సినిమాలకు చేసినా అది తమిళ దర్శకులు డైరెక్ట్ చేయడం వల్లే ఆయన ఒప్పుకున్నారు. %ూశ్రీంశీ =ముఒ% - 'పుష్ప 3' ర్యాంపేజ్.. మూడేళ్ళ క్రితమే చెప్పిన విజయ్ దేవరకొండ! చివరగా గౌతం మీనన్ డైరెక్షన్ లో తెరకెక్కిన సాహసం శ్వాసగా సాగిపో సినిమాకు రెహమాన్ మ్యూజిక్ అందించాడు. ఆ తర్వాత ఏ తెలుగు సినిమాకు రెహమాన్ మ్యూజిక్ ఇవ్వలేదు. ఐతే చరణ్ సినిమాకు రెహమాన్ కు స్పెషల్ గా కావాలని తీసుకున్నారు. సినిమాకు రెహమాన్ మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని అంటున్నారు. ఉప్పెనలో సాంగ్స్ సూపర్ హిట్ అయ్యాయి కాబట్టి బుచ్చి బాబు ఆర్సీ 16వ సినిమాలో కూడా సాంగ్స్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటాడని చెప్పొచ్చు. చరణ్, జాన్వి కపూర్ జంటగా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్ కుమార్ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నారు. మొత్తానికి బుచ్చి బాబు ఏదో పెద్ద ప్లానింగే వేసినట్టు అర్థమవుతుంది. గేం ఛేంజర్ సినిమా నెక్స్ట్ సంక్రాంతికి రిలీజ్ అవుతుంది. సినిమా రిలీజ్ అవ్వడం ఆలస్యం చరణ్ బుచ్చి సినిమాకు బల్క్ డేట్స్ ఇవ్వనున్నాడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ తో చరణ్ సినిమా ఉండబోతుందని తెలిసిందే. పుష్ప తర్వాత సుకుమార్ చేసే ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఐతే సుకుమార్ చరణ్ సినిమా 2025 చివర్లో మొదలు అవుతుందని తెలుస్తుంది.

## పుష్ప 2 క్లియర్ ప్రూఫ్.. శారీ పోస్టర్‌తో ఎక్స్‌లో రాంగోపాల్ వర్మ




రాం గోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న చిత్రం 'శారీ'. సైకలాజికల్ థ్రిల్లర్ రాబోతున్న ఈ చిత్రానికి గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహస్తున్నాడు. రవి వర్మ నిర్మిస్తుండగా.. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా అల్లు అర్జున్ నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న నేపథ్యంలో సినిమాపై క్రేజ్ రోజురోజుకీ పెరిగిపోతుంది. వర్మ అంటే పబ్లిసిటీకి కేరాఫ్ అడ్రస్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా పుష్ప 2 ఫీవర్‌ను క్యాష్ చేసుకుంటూ హాట్ టాపిక్‌గా నిలుస్తున్నాడు వర్మ. పుష్ప 2 ది రూల్‌కు వస్తున్న మెగా క్రేజ్.. అల్లు కొత్త మెగా అని చెప్పే క్లియర్ ప్రూఫ్. హే అల్లు అర్జున్ నువ్వు బాహుబలివి కాదు.. కానీ స్టార్ల మెగాబలివి.. అంటూ కండలు తిరిగిన చేతి ఎమోజీని ఎక్స్‌లో ట్వీట్ చేశాడు వర్మ. ఇప్పుడు వర్మ చేసిన ఈ ట్వీట్ అందరి అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది.

## సంక్రాంతికి వస్తున్నాం



రమణ గోగుల సాంగ్స్ కి తెలుగునాట ప్రత్యేకమైన ఆదరణ ఉంది. ఒకప్పుడు అతని పాటలు యువతని బాగా ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకి రమణ గోగుల ఎక్కువ మ్యూజిక్ కంపోజ్ చేయడమే కాకుండా పాటలు కూడా పాడారు. అతనికి విశేషమైన క్రేజ్ ఉంది. అయితే రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ గా విరామం తీసుకొని యూఎస్ లో సెటిల్ అయ్యారు. చాలా కాలంగా అయన సినిమాలకి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉంటే మరల విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కోసం అతనిని తీసుకొచ్చారు. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. గోదారి గట్టు మీద రామసిలకవే అంటూ సాగే ఈ పాటని రమణ గోగులతో పాడించారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ఉన్నారు. ఇక భాస్కరపట్ల రాసిన ఈ సాంగ్ ని రమణగోగుల, మధుప్రియ ఆలపించారు. %ూశ్రీంశీ =ముఒ% - బుచ్చిబాబు.. బన్నీ గురించి ఎందుకు చెప్పలేదు? వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య వచ్చే భార్యాభర్తల డ్యూయెట్ గా ఈ పాట ఉంది. కంప్లీట్ విలేజ్ నేటివిటీ ఉట్టిపడే ఇంట్లో ఈ సాంగ్ ని షూట్ చేశారు. ఈ సాంగ్ తో రమణ గోగుల తిరిగి ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉందనిపిస్తోంది. డిఫరెంట్ స్టైల్ తో చక్కనైన తెలుగు సాహిత్యంతో ఈ పాట ఉండటం విశేషం. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఈ పాట కచ్చితంగా ట్రెండింగ్ లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సాంగ్ కోసం ఏరికోరి రమణ గోగులని తీసుకొచ్చి పాడించారు. దానికి తగ్గ ఫలితం కచ్చితంగా వస్తుందని అనుకుంటున్నారు. ఇక క్రైమ్ కామెడీ ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' లాంటి సక్సెస్ ల తర్వాత హ్యాట్రిక్ మూవీగా ఇది వస్తోంది. ఈ సినిమాని 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నారు. మూడేళ్ళ క్రితమే చెప్పిన విజయ్ దేవరకొండ! ఈ మూవీలో వెంకటేష్ కి జోడీగా ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి నటించారు. వెంకటేష్ కామెడీ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనిల్ రావిపూడి సినిమాలలో కూడా మంచి కామెడీ ఉంటుంది. దానికి తోడు ఈ మూవీ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గానే రాబోతోంది. ఒకప్పటి వెంకటేష్ సూపర్ హిట్ మూవీ 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు' సినిమాని గుర్తుచేస్తోంది. దీంతో ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుందని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు.

## శుభ్‌మన్ గిల్‌ను కొట్టిన రోహిత్.. తర్వాత ఏం జరిగిందంటే?




**కాన్‌బెర్రా-నవభూమి:** ఆస్ట్రేలియా టూర్‌లో ఉన్న టీమ్‌ఇండియా అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టుకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ లెవెన్‌తో కాన్‌బెర్రాలో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ శర్మ యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు మధ్య సరదా ఘటన చోటుచేసుకున్నది. మొదట బ్యాటింగ్ చేసిన పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 రన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆతిథ్య జట్టు బ్యాటింగ్ సందర్భంగా డగౌట్‌లో కూర్చుకున్న రోహిత్, శుభ్‌మన్ గిల్, హర్షిత్ రాణా, అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సరదాగా ముచ్చట్లు పెట్టుకుంటున్నారు. ( ఈ సందర్భంగా గిల్, రాణా నవ్వుకుంటూ రోహిత్‌ను ఏదో అన్నారు. దీంతో తన హిట్‌మ్యాన్ తన కుడి మోచేతితో పక్కనే ఉన్న గిల్ ఛాతీపై గుద్దాడు. అనంతరం అంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఇదంతా కెమెరాల్లో రికార్డయ్యింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో తెగ చెక్కర్లు కొడుతున్నది.

## ఉత్తరాఖండ్ సంప్రదాయ నృత్యంతో ఆకట్టుకున్న ధోనీ దంపతులు..



**సిమ్లా-నవభూమి:** భారత క్రికెట్ జట్టు మాజీ సారథి ఎంఎస్ ధోనీతన విలువైన సమయా న్ని ఫ్యామిలీతో గడుపుతున్నారు. క్రికెట్‌కు విరామం ప్రకటించిన తర్వాత ఎక్కువ సమయం భార్య సాక్షి, కుమార్తె జీవతో టైమ్ స్పెండ్ చేస్తున్నారు. ట్రిప్స్‌కు వెళ్తూ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ధోనీ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల పర్యటనకు వెళ్లారు. ఈ ట్రిప్‌లో భాగంగా రిషికేశ్ లో ధోనీ తన సతీమణి సాక్షితో కలిసి సరదాగా డ్యాన్స్ చేశారు. ఉత్తరాఖండ్ సంప్రదాయ నృత్యంతో ఆకట్టుకున్నారు. స్థానికులు, ఫ్రెండ్స్‌తో కలిసి ఫేమస్ సాంగ్స్ 'గులాబీ షరారా', 'పహదీ' పాటలకు సరదాగా కాలు కదిపారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## రేసు రసవత్తరం.. డబ్ల్యూటీసీలో మారిన ఫైనల్ సమీకరణాలు



**ముంబై-నవభూమి:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2023-25 సైకిల్‌లో టెస్టులు ముగుస్తున్న కొద్దీ ఫైనల్ రేసు మరింత రసవత్తరమవుతోంది. టాప్-2లో నిలిచేందుకు ఏకంగా ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరో 15 టెస్టులు మిగిలున్న ఈ సైకిల్‌లో ఇప్పటి వరకూ ఏ ఒక్క జట్టూ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకోలేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ రాబోయే టెస్టులలో గెలవడం ఆ జట్టుకు కీలకం. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్.. ఫైనల్ బెర్తు కోసం పోటీ పడుతున్నాయి. భారత్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన కివీస్.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను ఓడటం.. పెర్త్ టెస్టులో భారత్ భారీ విజయం, దక్షిణాఫ్రికా.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన నేపథ్యంలో ఫైనల్ సమీకరణాలు మళ్లీ మారాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**